


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 08-01-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 105 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రహదారులు అభివృద్ధికి రూ.1700 కోట్లు

### రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడి



విశాఖపట్నం : రాష్ట్రంలో రహదారులు అభివృద్ధికి 1700 కోట్ల రూపాయలు వెచ్చించ నున్నట్లు రాష్ట్ర రహదారులు మరియు భవనాలు శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. మంగళవారం నోవోటెల్ హోటల్ లో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టంలో రహదారుల అభివృద్ధికి 717 కిలోమీటర్ల పొడవు గల 11 రహదారులను జాతీయ రహదారులుగా నిర్మించాలని NHAI ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. 1612 కిలోమీటర్ల పొడవు గల 17 రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించి ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్ర అభివృద్ధికి ఈ యేడాదే కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ కృషి చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ ఏడాదే (2020) రూ.1700 కోట్ల వ్యయంతో 260 కిలోమీటర్ల పొడవు గల 7 ప్రాజెక్టులు ప్రణాళిక ప్రకారం వెడల్పు చేయడానికి ప్రతిపాదించబడినట్లు చెప్పారు. ఈ పనులను త్వరితగతిన మొదలు పెట్టాలని NHAI ని అడిగినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 432 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, వాటిలో 76 బ్లాక్ స్పాట్స్ సరిదిద్దారని, ఇంకా 41 బ్లాక్ స్పాట్లలో సరిదిద్దే పని జరుగుతోందని, 316 చోట్ల పనులు ఇంకా జరగలేదని ఆయన వివరించారు. రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదారులపై సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి అ

తరువాయి 2లో..

### నిర్భయ కామాంధులకు జనవరి 22.. ఉదయం 7 గంటలకు

# తీహార్ జైలులో ఉరి..!

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో పారామెడికల్ విద్యార్థిని నిర్భయపై అత్యంత పాశవికంగా అత్యాచారానికి పాల్పడిన కేసులో దోషులుగా గుర్తించిన నలుగురు కామాంధులకు ఈ నెల 22వ తేదీన ఉరిశిక్షను విధిం చనున్నారు. ఉదయం 7 గంటలకు తీహార్ కేంద్ర కారా గారంలో ఉరి శిక్షను అమలు చేయనున్నారు. ఈ మే రకు ఢిల్లీలోని పటియాలా హౌస్ న్యాయస్థానం మంగళ వారం సాయంత్రం డెత్ వారెంట్ ను జారీ చేసింది.

**నలుగురికీ ఒకేసారి..**

నిర్భయపై అత్యాచారానికి పాల్పడిన ఆరుమందిలో నలుగురు ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆరుమందిలో రామ్ సింగ్ అనే దోషి ఆత్మహత్య చేసుకున్నాడు. మరొకరు మైనర్ గా తేలడంతో మూడేళ్ల జువైనల్ శిక్షను అనుభవించి, విడుదలయ్యాడు. ఇక మిగిలిన నలుగురిలో అక్షయ్ కుమార్ సింగ్, పవన్ కుమార్ గుప్తా, ముఖేష్ కుమార్, వినయ్ శర్మలకు ఉరిశిక్షను అమలు చేయాల్సి ఉంది. ఈ మేరకు ఇదివరకే వారికి సుప్రీంకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసినప్పటికీ.. న్యాయపరమైన చిక్కుల వల్ల సాధ్యం కాలేదు. నిర్భయపై అత్యాచారానికి పాల్పడి





ఏడేళ్లు పూర్తయినప్పటికీ.. నిందితులు ఇంకా జీవించే ఉన్నారంటూ దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. నేటికి వాయిదా.. తీహార్ జైలులో ఉంటోన్న నలుగురికీ ఉరిశిక్షను విధించడానికి అవసరమైన డెత్ వారెంట్ యుద్ధ ప్రాతిపదికన జారీ చేయాలంటూ కిందటి నెలలో నిర్భయ తల్లి ఆశాదేవి పటియాలా హౌస్ న్యాయస్థానంలో పిటీషన్ ను దాఖలు చేశారు. దీనిపై విచారణను జనవరి 7వ తేదీకి

తరువాయి 2లో..

## చంద్రబాబు భారీ మూల్యం చెల్లించక తప్పదు: మంత్రులు



విజయవాడ: ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక ృష్ణారెడ్డిపై దాడిని మంత్రి ఆదిమూలపు సురేష్ తీవ్రంగా ఖండించారు. హేయమైన చర్యగా ఆయన వర్ణించారు. పిన్నెల్లిపై దాడికి టీడీపీ బాధ్యత వహించాలని మంత్రి డిమాండ్ చేశారు. రైతుల ముసుగులో టీడీపీ నాయకులు ఈ దాడిలో పాల్గొన్నారని అన్నారు. శాంతి భద్రతల సమస్యలు స ృష్టించాలని టీడీపీ భావిస్తోందని విమర్శించారు.



## త్రిశంకు స్వర్గంలా విశాఖ

అమరావతి: రాష్ట్రంలో మూడు రాజధాను లను ఏర్పాటు చేస్తామంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ అమరావతి ప్రాంతంలో నిరసన ప్రదర్శనలు, ఆందోళనలకు దిగిన రైతులు, తమ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తప్పు పట్టారు. రాజధాని రైతులు ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా నిరసన తెలియ చేస్తుంటే ప్రభుత్వం వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం

తరువాయి 2లో..

### విద్యుత్ చార్జీలపై ఏపీఈఆర్సీ

## ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతం






విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీతపిడిసిఎల్ పరిధిలో వినియోగదారుల ప్రజాభిప్రాయ సేకరణ మంగళవారం జరిగింది. గురుద్వారా దరి ఏపీతపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏటీపీ భవనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో రిటైల్ సరఫరా వ్యాపారం, సమగ్ర ఆదాయ ఆవశ్యకత, విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై వివిధ వర్గాల వినియోగదారుల నుంచి ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి, సభ్యులు పి.రామ్మోహన్, పి.రఘు అభిప్రాయాలను సేకరించారు. తొలుత ఏపీఈపిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వ రాజన్ సంస్థ ప్రవేశపెడుతున్న ప్రతిపాదనలను చదివి వినిపించారు. ఈ సమావేశానికి తమ అభ్యంతరాలు, సూచనలు సమర్పించిన వారే కాకుండా అన్ని వర్గాల వినియోగదారులు

తరువాయి 2లో..

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భీమునిపట్నం : గౌరవ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సుర్వీసుల శాఖ మంత్రివర్యులు శ్రీ.ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి) భీమిలి నియోజకవర్గం, ఆనందపురం, పద్మనాభం మండలాలలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.. ఆనందపురం మండలం, గంభీరం, వెల్లంకి, పెద్దిపాలెం పంచాయితీలలో గ్రామ సచివాలయం, సి.సి రోడ్లు, కాలువలు కు రూ.356.43 లక్షలతో అభివృద్ధి పనులపై





శంకుస్థాపన చేశారు.. అనంతరం పద్మనాభం మండలంలో బందేవుపురం, పెంట, అనంతవరం పంచాయితీలలో గ్రామ సచివాలయం, సి.సి రోడ్లు, కాలువలు కు రూ.207.00 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ప్రజలకు సేవ చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు.. అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు

తరువాయి 2లో..

## సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవాలి: సీఎం జగన్




అమరావతి : నగదు బదిలీ రూపంలో ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాల వారికి చేరవేయడానికి ఉద్దేశించిన అన్ ఇంకబర్డ్ ఖాతాలు అందించడంలో బ్యాంకులు చక్కటి సహకారాన్ని అందించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా వివిధ పథకాల కింద నగదును బదిలీ చేయగలిగామని అన్నారు. మంగళవారం సచివాలయంలో 209వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రైతులకు, ఆటోలు, ట్యాక్సీలు నడువుకుంటున్నవారికి, మత్స్యకారులకు, చేనేత లకు, అగ్రిగోల్డ్ బాధితులకు, లా నేస్తం కింద దాదాపు రూ.15వేల కోట్లకుపైనే నగదును బదిలీ ద్వారా ఇచ్చాం. పిల్లలను బడికిపంపేలా తల్లులను ప్రోత్సహించడానికి అమ్మ ఒడి కింద ఈ నెలలో సుమారుగా రూ. 6500 కోట్లు ఇవ్వబోతున్నాం. ఆర్థిక మందగమనం ఉన్నప్పుడు, దాని ప్రభావం సమాజంలోని అట్టడుగు వర్గాలపైనే ఉంటుంది. ఈ పథకాల ద్వారా అట్టడుగున ఉన్న వర్గాల వారికి ఆక్సిజన్ అందించగలిగాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో 60శాతం వ్యవసాయ రంగమే, 62 శాతం మంది ప్రజలు ఈరంగంపైనే ఆధారపడు తున్నారు. వారిని ఆదుకోకపోతే ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని అనుకోలేం. ప్రభుత్వం, బ్యాంకులు ఒకేతాటిపైకి వస్తే మరిన్ని కార్యక్రమాలు చేయగలం. ఈ ఏడాది మంచి వర్షాలు పడ్డాయి. అలాగే రైతు భరోసాతో రైతులను ఆదుకున్నాం. వ్యవసాయ రంగం బాగుండడం ద్వారా ఆర్థిక వ్యవస్థ ముందడుగు వేస్తుందని ఆశిస్తున్నాం. కౌలు రైతుల చట్టం పూర్తి పారదర్శకంగా ఉంది.. కౌలు రైతుల విషయంలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు ఇవ్వడంలేదని ఎస్ఎల్‌బీసీ లెక్కలు చెప్తున్నాయి. అందుకే కౌలు రైతులకోసం ఒక చట్టాన్ని తీసుకు వచ్చాం. కౌలు రైతుల చట్టం పూర్తి పారదర్శకంగా ఉంది. రైతుల హక్కులను పరిరక్షిస్తూనే.. 11 నెలలకు సాగు ఒప్పందం ఈ చట్టం ద్వారా వీలు కల్పిస్తోంది. రైతుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదు. ప్రతి 2వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయం ఉంది, 10 నుంచి 12 మంది ఉద్యోగులు వారికి అందుబాటులో ఉన్నారు, ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నారు. ప్రతి పథకాన్ని పారదర్శక విధానంలో

తరువాయి 2లో..



## ఆసక పల్లి గ్రామములో పాడి రైతులకు సంక్రాంతి నగదు బోనస్ పంపిణీ



సబ్బవరం . మండలం లోని అసకపల్లి గ్రామంలో విశాఖ డైరీ పాల కేంద్రం లోని పాడి రైతులకు సంక్రాంతి నగదు బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ అయినా కరణం. రాము నాయుడు పాల్గొని 206 మంది పాడి రైతులకు ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందలు రూపాయలు సంక్రాంతి నగదు బోనస్ ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ పాడి రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కరణం లక్ష్మి, పాల సొసైటీ అధ్యక్షుడు కర్రీ త్రినాథ్, సూపర్వైజర్ కమలాకర్ రావు ,పాల సొసైటీ డైరెక్టర్లు, వేతన కార్యదర్శి ఆర్ ముత్యాల నాయుడు మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాడ మురళీకృష్ణకు వర్సిటీ డాక్టరేట్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ముద్దాడ మురళీ క్రిష్ణకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మురళికి డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు జి. లావణ్య దేవి పర్యవేక్షణలో ' డిలినేటింగ్ ఆఫ్ ఫ్యూచర్ సెలక్షన్ అండ్ సెంటిమెంట్ అనాలసిస్ స్ట్రాటజీస్ ఫర్ ఆప్టిమైజింగ్ మెషీన్ లెర్నింగ్ బేస్డ్ ఒపీనియన్ పొలారిటీ ప్రెడిక్షన్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వివిధ వ్యవస్థల పనితీరును అంచనావేస్తూ, మెరుగైన పనితీరు కనబరచడానికి అవసరమైన విధానాలను రూపొందించినందుకు డాక్టరేట్ లభించింది.

ఈ సందర్భంగా మురళీని విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## ఉపాధ్యాయులు సమస్యలపై అవసరమైతే పోరాటం చేస్తా

### - ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి, రఘు వర్మ



సబ్బవరం : ఉపాధ్యాయుల సమస్యలపై అవసరమైతే పోరాటం చేస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి. రఘువర్మ పేర్కొన్నారు. సబ్బవరం మండలమునకు మంగళవారం తొలిసారిగా వచ్చిన ఆయన పలు పాఠశాలలో పర్యటించి స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తను ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తుచ తప్పక నెరవేరుస్తాను అని అన్నారు ఉపాధ్యాయులు ప్రధాన సమస్య అయిన సి.పి.ఎస్ విధానం పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు దీంతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన .రాజేంద్ర ప్రసాద్ 2020 సంవత్సరం మార్చ నెల 31లోగా సమస్య తీర్చే లాగా చర్యలు చేపడతానని తెలిపారన్నారు. అలాగే ఉపాధ్యాయులు బదిలీ అయిన విషయం ప్రభుత్వం నుంచి ఆమోదం రావాల్సి ఉందని అన్నారు దీనికి కారణం స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన కారణం అని తెలియజేశారు 4 డి ఎ, 1 టి ఆర్ ఎస్ ఉపాధ్యాయులకు తక్షణమే స్పందించేలా గా ప్రభుత్వం కోరుతున్నానన్నారు . కేజీబీవీ పాఠశాలలో ఉద్యోగ భద్రత విషయంలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానం లో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించమని కోరడం జరిగిందన్నారు , అలాగే మినిమం టైం స్కేల్ అమలుచేయాలని డిమాండ్ చేశామన్నారు. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ ఇచ్చారు కానీ ఇంప్లిమెంట్ అమలు చేయలేదని అన్నారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు అవుట్సోర్సింగ్ వారికి మినుము టైం స్కేల్ ఇవ్వాలని అలాగే ఎమ్ టి ఎస్ లో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు . ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల బోధన పై ఆయన స్పందించి ఆంగ్ల విద్యను తాను వ్యతిరేకించడం లేదని దాంతోపాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని కోరడం జరిగిందన్నారు ఈ విషయంపై ప్రభుత్వం పూర్తి నిర్ణయం తెలియజేయవలసిన ఉందని అన్నారు ఎవరైతే స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నారో 70 , 30 రేసియా లో గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో లెక్చరర్ గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు .అమ్మ ఒడి పథకం లో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని ,కానీ ఈ సమయంలో ఎటువంటి ఆంక్షలు లేవని ఆ తర్వాత ఆంక్షలు విధించడంపై ఆయన అభ్యంతరం హర్షం చేశారు అలాగే మున్సిపల్ ప్రాంతాల్లో పని చేస్తూ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు తెరిపించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పై విషయాలపై అన్ని సమస్యలు ప్రభుత్వం తక్షణమే తీస్కో గలదని అని నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఏపీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సి. హెచ్ కరుణాకర్, మండల కార్యదర్శి హేమంత్ సుదేవ్, మండల అధ్యక్షులు కె ఏ హెచ్ ప్రభాకర్, అధ్యక్షులు జిల్లా కౌన్సిలర్ లు ఆర్ . ఏ నాయుడు, ఎస్ . కె . ఏ . ఎస్ . ఏ నాయుడు, కె . కె నాయుడు, డి రామకృష్ణ, ఎఫ్ సత్యనారాయణ, ఎస్ ఈశ్వరరావు, నానాజీ , సబ్బవరం మండలం ఉపాధ్యాయుల ప్రతినిధి బి వి రమణ, వ్యాయామ సహాయకులు వర్మ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించండి

### నీటి వనరుల సద్వినియోగం, నిర్వహణపై సూచనలు ఇవ్వండి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఉత్తరాంధ్ర అభివృద్ధికి, నీటి వనరుల సద్వినియోగం చేయడానికి తగిన సూచనలు ఇవ్వాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో అమెరికాలోని ప్రూడే విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యుడు, నీటి నిర్వహణ రంగ నిపుణుడు రావ్ ఎస్ గోవిందరాజు సమావేశమయ్యారు. వర్సిటీ తరపున ఆచార్య గోవిందరాజును వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా మారనున్న విశాఖ నగరానికి నీటి వనరుల లభ్యత ఎంతో అవసరమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో నీటి లభ్యత, సమగ్ర నిర్వహణపై తగిన సూచనలు ఇవ్వాలని సూచించారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విశాఖ నగరంలో నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

వర్సిటీలో గౌరవ ఆచార్యునిగా సేవలు అందించాలని ఆహ్వానించారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ప్రవీణ్, ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం భవిత కేంద్రానికి దాతల వితరణ



భవితా కేంద్రానికి వాటర్ ప్యూరిఫై మిషన్ అందచేస్తున్న ఎన్.టి.పీ.సి ఉద్యోగులు

చోడవరం : పట్టణంలోని భవితా కేంద్రానికి ఎన్.టి.పీ.సి సింహాద్రి సంస్థ ప్రతినిధులు సుమారు 15 వేల రూపాయల విలువైన వాటర్ ప్యూరిఫై మిషన్‌ను సోమవారం అందచేశారు. వీటిని ఎం.ఈవో పి.అచ్చుతరావు చేతుల మీదుగా భవితా కేంద్రం రీసోర్సు ఉపాధ్యాయులు భీశెట్టి అప్పలరాజు, సరస్వతీదేవిలకు అందచేశారు.పట్టణానికి చెందిన వేదాల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థంవారి భార్య అప్పల గూపాలమ్మ 13 వేలు విలువైన భోదనా పరికరాలను అందచేశారు.

దివ్యాంగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.పీ.సి సంస్థ ప్రతినిధులు కె.అనీల్, వంశీ మోహన్‌రాజు, మహాపాత్ర, కొలివీరునాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బంద్ ను జయప్రదం చేయండి

విశాఖపట్నం : కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు మరియు సిఏఏ, ఎన్‌పిఆర్, ఎన్ఆర్‌సిలను రద్దుచేయాలని కోరుతూ జనవరి 8న జరుగుచున్న ఆంధ్రరాష్ట్ర బంద్‌ను జయప్రదంచేయాలని వామపక్షపార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాం . ఈ బంద్‌ను విశాఖ నగరంలో వర్తక, వాణిజ్య, వ్యాపార వర్గాలు, హోటల్స్, సినిమాహాల్స్, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట రవాణా సంస్థలు, పరిశ్రమలు అన్నిరకాల కార్యకలాపాలు బంద్ చేసి స్వచ్ఛందంగా సహకరించాలని విశాఖనగర ప్రజాలను కోరుచున్నాం.

జరుగుచున్న బంద్‌కి రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సహకరించాలని, అలాగే తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా పాల్గొనివిజయవంతం చేయవలసనిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను,

బంద్ సందర్భంగా నగరంలో అన్ని ప్రధన కూడళ్ళల్లో భరీ ప్రదర్శనలు నిర్వహిచాలని కోరుచున్నాం.

మొదటి పేజీ తరువాయి

### నిర్భయ కామాంధులకు జనవరి 22.. ఉదయం 7 గంటలకు తీహార్ జైలులో ఉరి..!

వాయిదా వేసింది న్యాయస్థానం. ఆ తేదీ రానే వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఈ పిటీషన్ పై న్యాయస్థానం పునర్విచారణ చేపట్టింది. అనంతరం డెత్ వారెంట్ ను జారీ చేసింది. నలుగురు దోషుల్లో ఒకడైన అక్షయ్ కుమార్ సింగ్ కు సుప్రీంకోర్టు రాష్ట్రపతికి క్షమాభిక్షను కోరే అవకాశం కల్పించిన నేపథ్యంలో.. అతని వైఖరేమిటనేది వెల్లడించాలంటూ తీహార్ జైలు అధికారులకు న్యాయమూర్తి సతీష్ అరోరా నోటీసులను జారీ చేయడం వల్ల డెత్ వారెంట్ ను మంజూరు చేయడంలో జాప్యం చోటు చేసుకుంది. పటియాలా హౌస్ న్యాయస్థానం న్యాయమూర్తి సతీష్ అరోరా ఈ డెత్ వారెంట్‌ను జారీ చేశారు. డెత్ వారెంట్‌ను జారీ చేసే సమయంలో న్యాయమూర్తి.. మీడియా ప్రతినిధులందరినీ బయటికి వెళ్లాలని ఆదేశించారు. ఆ తరువాతే ఆయన డెత్ వారెంట్‌ను జారీ చేశారు. అందులోని వివరాలను చదివి వినిపించారు. ఆశాదేవి పిటీషన్‌పై విచారణ కొనసాగుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు కోర్టు హాలులోనే ఉన్నారు. విచారణ ముగిసిన తరువాత డెత్ వారెంట్ అంశాన్ని ప్రస్తావనకు తీసుకొచ్చిన సమయంలో ఆయన మీడియా ప్రతినిధులను బయటికి వెళ్లాలని ఆదేశించారు.

### చంద్రబాబు భారీ మూల్యం చెల్లించక తప్పదు: మంత్రులు

ప్రణాళికా ప్రకారమే టీడీపీ గుండాలు ఈ దాడికి దిగారని మంత్రి మండిపడ్డారు. చంద్రబాబుకు చెందిన రౌడీలే పిన్నెల్లి పై దాడి చేశారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్టాడుతూ.. 'రాజధానిలో ఎమ్మెల్యేలు పర్యటిస్తే దాడులు చేస్తారా?. విధ్వంసం సృష్టించి అల్లర్లు చేయించాలని చంద్రబాబు నాయుడు, టీడీపీ నేతలు చూస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా..? శాసన రాజధాని ఇక్కడే ఉంటుంది అని ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. అలాంటి ప్రాంతంలో ఎమ్మెల్యేలను పర్యటించనివ్వరా..? చంద్రబాబు గుండాలు రైతుల ముసుగులో దాడులు చేశారు. రైతులు ఎవ్వరైనా రాళ్లు విసిరి, గన్‌మ్యాన్‌లను కొడతారా. ఇలాంటి దాడులను ప్రభుత్వం ఉపేక్షించదు. చంద్రబాబు దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదు. రాయలసీమ ప్రజలు నీళ్లు, ఉపాధి కోరుతున్నారు. ముందు చూపుతో సీఎం జగన్ మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.' అని పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చేయనున్న అమ్మ ఒడి ని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుంది అని చెప్పారు.. జగన్మోహన్ రెడ్డి కలలు కన్న నవరత్న పథకాలు సచివాలయాల ద్వారా ప్రతి పేద వానికి అందేటట్లు సచివాలయ సిబ్బంది నీతి నిజాయితీతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్, పురావస్తు శాఖ కార్యదర్శి వాణీమోహన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవాలి: సీఎం జగన్

వివక్షకు, అవినీతికి తావులేకుండా అందిస్తున్నాం. గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌కూడా ఉన్నారు. వీరిని సమర్థవంతంగా వాడుకోవాలి. కౌలు రైతు చట్టం వల్ల మరింత మంచి జరుగుతుంది. ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. కౌలు రైతులకు మంచి జరిగేలా బ్యాంకర్లు మరింత ముందడుగు వేయాలి. వారిలో చైతన్యం, అవగాహన కలిగించేలా వ్యవసాయశాఖ కార్యక్రమాలు చేపట్టాలి. గ్రామ సచివాలయం పక్కనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఏప్రిల్‌నాటికి దాదాపు 11వేలకు పైగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. శిక్షణ కేంద్రంలా, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అదించేలా ఈ రైతు భరోసా కేంద్రాలు వ్యవహరిస్తాయి. వీటికి ప్రభుత్వం గ్యారెంటీ కూడా ఇస్తుంది. సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతు భరోసా కేంద్రాల్లో శిక్షణ ఇస్తాం. అలాగే రైతుల ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలుగా కూడా భవిష్యత్తులో ఇవి పనిచేస్తాయి. రైతులను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణ నిధినికూడా పెట్టాం. రైతు భరోసా కేంద్రాలను ఇంటర్నెట్ సౌకర్యంతో అనుసంధానిస్తాం. దీనివల్ల డిజిటలైజేషన్ పెరుగుతుంది. బ్యాంకర్లు, ప్రభుత్వం కలిసి కౌలు రైతులకు మరింత ఎక్కువగా రుణాలు అందించేలా ముందడుగు వేయాల్సి ఉంది.

### విద్యుత్ చార్జీలపై ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతం

21 మంది పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేసారు.

వినియోగదారుల నుంచి వచ్చిన వివిధ అభ్యంతరాలు, సూచనలకు సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలన్నీ సెల్వరాజన్ సమాధానమిస్తూ వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని ఇంకా

మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. పెండింగ్ లో వున్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులను వచ్చే నెలాఖరునాటికి పూర్తి చేస్తామన్నారు. విశాఖ సిటీలో జరుగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు.

ప్రభుత్వం తరపున ఎపి ట్రాన్స్కో జీఎండి కె.వి.చక్రధరబాబు మాట్లాడుతూ పారిశ్ర మికీకరణకు విద్యుత్ రంగ అత్యంత కీలకమని ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. విద్యుత్ రంగానికి అనుకూలమైన విధాన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందులలో వున్న విద్యుత్ పంపిని సంస్థలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఆరునెలల్లో దాదాపు 11 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయనికి నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు, ఎస్సీ,ఎస్టి గృహాలకు, రోల్డ్ గోల్డ్ పరిశ్రమలు, ఆక్వా రైతులకు సబ్సిడితో కూడిన నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ పి.వి.నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు ప్రయోజనాలను కాపాడుతూ, విద్యుత్ సంస్థల ఆర్థిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమతూకం వేసుకొని విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయాలను తీసుకుంటుందన్నారు. విద్యుత్ పంపిణి నష్టాలను తగ్గించుకోవడంలో దేశంలోని విద్యుత్ సంస్థలన్నిటిలో ఇప్పటికీ అత్యున్నత స్థానాల్లో నిలిచిన మన విద్యుత్ సంస్థలు మరింత సామర్థ్యం పెంచేందుకు వినియోగదారుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోనికి తీసుకుంటామన్నారు.

### రహదారులు అభివృద్ధికి రూ.1700 కోట్లు

న్ని బ్లాక్ స్పాట్‌లను సరిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు చెప్పారు. ముఖ్యంగా రాజమండ్రిలో 9 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, వీటికి ఫ్లైఓవర్స్ / అండర్ పాస్ అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం, విజయవాడలోని బెంజ్ సర్కిల్ వద్ద ఫ్లైఓవర్‌ను 3 లేన్ల క్యారేజ్ వే వెడల్పుతో నిర్మిస్తోందని, ఇది వన్ వే ట్రాఫిక్‌కు సరిపోతుందన్నారు. భారీ ట్రాఫిక్‌ను తీర్చడానికి, ప్రస్తుతానికి సమాంతరంగా 3 లేన్ల క్యారేజీ మార్గంతో మరో ఫ్లైఓవర్‌ను నిర్మించడం చాలా అవసరమన్నారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకి ప్రాజెక్ట్ యొక్క భూసేకరణ ఖర్చులో 50% భరించడానికి ూా అంగీకరిస్తోందని, దీని కోసం 3ూా ఇప్పటికే ప్రచురించబడిందన్నారు. ప్రచురణకు కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ

రోడ్డు ప్రమాదాలు నివారణకు NHAI కొత్త ఆవిష్కరణలు, ప్రయత్నాలు చేయాలి. ఫాస్టాగ్ వినియోగం 100 శాతం జరిగేలా చూడాలని, టోల్గేట్ లలో వేచి ఉండే పరిస్థితి మారాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులు, అరకు ఎంపీ జి. మాధవి, ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, పర్యాటక శాఖ సిఇఓ ప్రవీణ్ కుమార్, నెల్లిమర్ల ఎమ్మెల్యే బి. అప్పలనాయుడు, ఇఎన్ సి రాజీవ్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

### త్రిశంకు స్వర్గంలా విశాఖ

ఆయన ఓ ప్రకటన

విడుదల చేశారు. గుంటూరు జిల్లా చినకాకాని వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తోన్న రైతులు, మహిళల పట్ల పోలీసులు అమానవీయంగా ప్రవర్తించారని అన్నారు. వారిని భయపెట్టి నిరసన నుంచి దూరం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. తమ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు బోనబోయిన శ్రీనివాస యాదవ్ ను గృహ నిర్బంధంలో ఉంచారని, పార్టీ కార్యదర్శి చిల్లపల్లి శ్రీనివాస్‌ను అకారణంగా అరెస్టు చేశారని అన్నారు. ఇలాంటి చర్యలతో రైతుల ఆందోళనలను ఆపగలమని ప్రభుత్వం భావిస్తే అది పొరపాటే అవుతుందని పవన్ కల్యాణ్ హితవు పలికారు. అమరావతి నుంచి రాజదానిని తరలించి భూములు త్యాగం చేసిన రైతులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని, దీన్ని అడ్డుకుని తీరుతామని అన్నారు. అమరావతి రైతుల త్యాగాన్ని వృథా కానివ్వబోమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. విశాఖపట్నం వాసులు కూడా పరిపాలన రాజధాని విషయంలో సంతృప్తిగా కనిపించట్లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తీవ్ర వెనకబాటుతనం ఉందని, వలసలు అధికంగా ఉన్నాయని అన్నారు. ఆ జిల్లాల అభివృద్ధిపై ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళికలు లేవని మండిపడ్డారు. విశాఖలో రాజధానిని ఏర్పాటు చేయడం వల్ల రాయలసీమవాసులకీ దూరం అవుతుందని అన్నారు. సీమవాసుల నుంచి వ్యక్తమౌతోన్న వ్యతిరేకత పట్ల ప్రభుత్వం పట్టనట్టుగా వ్యవహరిస్తోందని చెప్పారు.

## రాజధాని అమరావతిలోనే కొనసాగించాలి కోరుతూ రాష్ట్రపతికి వినతి

### తెలుగు శక్తి అధ్యక్షులు బి. వి.రామ్

అమరావతి రాజధానిగా కొనసాగించాలి కోరుతూ రైతులు,మహిళలు,విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షలు 21వ రోజుకు చేరాయని మంగళవారం ఉదయం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ రాష్ట్రపతి భవన్లో రాష్ట్ర ప్రభుత్వం పై ఫిర్యాదు చేశారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డ్రామా ఆడుతున్నారని రామ్ దుయ్యబట్టారు. దేశ చరిత్రలో రాజధాని మార్పు నిర్ణయం తీసుకున్న ఇలాంటి ముఖ్యమంత్రిని ఎన్నడు చూడలేదని రామ్ ధ్వజమెత్తారు. అమరావతి నిర్మాణానికి లక్ష కోట్లు ఎలా అవుతుందో చెప్పాలని ముఖ్యమంత్రిని నిలదీశారు. హైదరాబాద్ తరహాలో అమరావతి నిర్మాణం చేసేందుకు చంద్రబాబు ఎంతో కష్టపడ్డారు, ఇది భావితరాలు భవిష్యత్ కోసమే కానీ ఏ మాత్రం చంద్రబాబు తమ స్వార్థ ప్రయోజనాలు కోసం కాదని రామ్ అన్నారు. నేడు ఎ1, ఎ2ల వల్లే రాష్ట్ర ప్రతిష్ట నాశనం అవుతుందని రామ్ విచారం వ్యక్తం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో ఎమర్జెన్సీ రాబోతుందని రామ్ జోస్యం చెప్పారు.

జగన్ పాలన పై ప్రజలు విసుగెత్తిపోయారా, మళ్లీ ఎలక్షన్ వస్తే టీడీపీకి 175 సీట్లు రావడం ఖాయమని రామ్ అన్నారు. ఈ యుద్ధం మీదో , నాదో కాదని తెలుగుజాతి కోసమని రామ్ వివరించారు. లేనిపోని పథకాలు పెట్టి ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని , విచారణ కమిటీని వెయ్యాలని తద్వారా ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని రామ్ మెమోరండం లో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం



భీమునిపట్నం: స్థానిక ఎగువపేట గ్రామాభి వృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మొదటి మంగళవారం ఆనవా యితీగా గంగమ్మ తల్లికి మత్స్యకారమహిళలు పసుపు, కుంకుమ, పాలు కలిపిన కళాశాలతో ఎగువపేట నుండి భీమిలి పాత బస్ స్టాండ్ మీదుగా ఊరేగించి శ్రీ పొలమాంబ ఆలయంలో పూజలు చేసి తదనంతరం...

గంగమ్మ తల్లికి అభిషేకం చేసి సునామి, హుద్ హుద్ తుఫాను లాంటి ప్రమాదాల నుండి కాపాడమనివేడుకొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్య క్షుడు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసి డెంట్ అల్లిపిల్లి నరసింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండ బాబు, కోశాధికారి బర్రి కొండ బాబు, పి.సి.అప్పారావు, గ్రామపెద్దలు వాసుపల్లి గరగయ్య,మూగి నూకరాజు, వాసుపల్లి చిట్టి, ఎ.గురువులు,పి.అమ్మోరు,పి.రమేష్ మరియు మత్స్యకార యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

### ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి




**చోడవరంలో బంద్ పోస్టరును ఆవిష్కరిస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి**

చోడవరం : నేడు (బుధవారం) దేశ వ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.వరలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షురాలు బొద్దాన రామలక్ష్మి కోరారు. పట్టణంలోని సి.హెచ్.సి కేంద్రంలో సమ్మె పోస్టరును ఆశా వర్కర్సుతో కలసి మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల సమస్యలను వివరించారు. ముఖ్యంగా...

ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించి 21 వేల వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి శాశ్వత ఉద్యోగం కల్పిం చాలని, కార్మికుల హక్కులను కాపాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



జ్ఞానాపురం : జ్ఞానాపురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్లి లో లి1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులలి ఆర్థిక సహాయం తో పదవ తరగతి చదువుతున్న 100 మంది పిల్లలకు లిస్టడీ మెటీరియల్లి పంపిణి కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు భోజన%శీ% కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు %ఆ% విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు " వాసుపల్లి గణేష్ కుమార్లి హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ సెయింట్ పీటర్స్ హై స్కూల్ ఒక పూర్వ వైభవం ఉంది అని పేర్కొన్నారు .10 వ తరగతి 10/10 ఉత్తీర్ణత సాధించిన విదార్థులకు ఉచితముగా పై చదువులు చదువుకొనుటకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు . 1984-85 ఏడాదిలో ఒక అసోసియేషన్ సంస్థ గా ఏర్పరుచుకొని ఈ సంస్థ ద్వారా వారు చదివిన పాఠశాలకు ప్రోత్సహక బహుమతులు , ఆర్థిక సహాయం చేయడం హర్షణీయమన్నారు . నేటి సమాజములో విద్య అన్నది చాల కీలకమయింది అని, విద్యార్థులు తమ తల్లి తండ్రుల ఆశయసాధనకు క్ృషి చేయాలన్నారు ఈ కార్యక్రములో జిల్లా లివిద్యా శాకాధికారి లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం చదువుల మీద ఆసక్తి పెరిగి అందరూ పోటీ తత్వంతో చదువుతున్నారు అని కాబట్టి మీరూ అనుకున్న లక్ష్యాలను సునాయాసముగా సాదించాలి అంటే చదువే మీకు ఒక బాట కావాలి అని మీరూ నిరంతరం చదువు మీదే లక్ష్యం పెట్టి పరీక్షలు వ్రాస్తే తప్పనిసరిగా మీకు మంచి గ్రేడులు వస్తాయి అని తద్వారా ఇంటర్ లో మంచి కోర్సులు వచ్చే అవకాశం వుంది అని తెలిపారు.. మరొక అతిధి జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ యాదగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అకుంఠత దీక్షతో చదివితే మనం కోరుకున్న రంగంలో వెళ్లగల మని మీ ద్వారా ఈ పాఠశాలకు, ఉపాధ్యా యులకు మంచి పేరు గ్రేడులు సాదించాలి అని చదువులతల్లి కటాక్షం మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ న్నానని అన్నారు.. అనంతరం అతిధులకు శాలువాలు, పూలతో సన్మానం చేసిన పిదప పదవ తరగతి పిల్లలు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి, పూర్వ విద్యా ర్థుల ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు జరిగినవి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డి శివకుమార్ రెడ్డి, (బుల్లి రెడ్డి) శ్రీనివాసరావు, గాంధీ, కృష్ణ కుమార్, కోన మురళి, శ్రీధర్ రెడ్డి, చిన్నా, లాల్ కుమార్, పాఠశాల ప్రధానోపాద్యాయుడు అప్పల నాయుడు, ఫాదర్ రాజ్ కుమార్, కె.పి.రత్నాకర్, వై శ్రీనివాసరావు, డి. చిన్న గాంధీ, ఎస్.వెంకట రమణ 44వార్డ్ టీడీపీ అధ్యక్షుడు ఇరోతి చిన్ని కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



## హిందు ధర్మ ప్రచారయాత్ర అభినందనీయం : - శారదాపీఠాధిపతికి కృతజ్ఞతలు

విశాఖపట్నం : హిందూ ధర్మ పరిరక్షణకు విశాఖ శారదాపీఠం చేస్తున్న కృషి అభినందనీయమని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల పోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఈ మేరకు మంగళవారం విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో శారదాపీఠం చేస్తున్న హిందూ ధర్మ ప్రచార యాత్ర వల్ల ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తిభావం గణనీయంగా పెరిగిందని అందుకు పీఠాధిపతి స్వరూపానందేంద్ర, ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర సరస్వతిలే ప్రధాన కారణమని శ్రీనుబాబు కొనియాడారు. అనంతరం పీఠాధిపతికి సింహాద్రి అప్పన్న జ్ఞాపికను బహుకరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం శారదాపీఠంచేస్తున్న కృషిని వివరించారు. గుంటూరులో స్వాత్మ నందేంద్ర ప్రచార యాత్ర ముగిసిందని, నేటి నుంచి కృష్ణా జిల్లాలో ప్రారంభమైందన్నారు. అక్కడ నుంచి 9వ తేది నాటికి విశాఖ చేరుకుంటుందన్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు శారదాపీఠం వార్షిక మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు



తెలియ జేశారు. అనంతరం స్వామిజీ శ్రీనుబాబుకి ఆశీర్వదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త బి.వి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ వార్డు పర్యటన

భీమునిపట్నం : 7వవార్డులో జోనల్ కమిషనర్ పర్యటించారు. ఆ వార్డులో సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, నాయకులు అప్పికొండ అప్పలనాయుడు, వై.అప్పా రావు, బి.సంజీవ్ రావు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

కోటవురట్ల : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌసల్య యోజన సంస్థ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఏపిఎం రమణకుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. డిడియూ, జికెవై సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8న మండల పరిషత్లో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అభ్యర్థులను ఎంపిక చేసి నర్సీపట్నంలోని ఆధునాతన భవనంలో శిక్షణ ఇస్తారని చెప్పారు. ఎలక్ట్రికల్ అసెంబ్లీ ఆపరేటర్, పిసిబి కంట్రోల్ ప్యానెల్, నూయింగ్ మెషిన్ ఆపరేటర్, ఎఫ్ అండ్‌బి కిచెన్ స్టీవర్ట్ ట్రైనీ (హోటల్ మేనేజ్‌మెంట్)లలో శిక్షణ ఇస్తారని తెలిపారు. 90 రోజుల శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం ఉంటాయన్నారు. శిక్షణలో భాగంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తారని తెలిపారు.



**అమరావతి సచివాలయములో బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని జివియంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు కలసి పెండింగులో వున్న గ్రాంటు నిధులను విడుదల చేయాలని, అలాగే జివియంసి సాధారణ పద్దులో చేసిన పనులకు సంక్రాంతి నిమిత్తము నిధులను విడుదల చేయాలని కోరారు. గౌరవ మంత్రివర్యులు సానుకూలముగా స్పందించి నిధులు విడుదలయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో జివియంసి కాంట్రాక్టర్ అధ్యక్షులు వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గొంప చంద్రమౌళి, ఉపాధ్యక్షులు పి.యస్ ప్రసాద్, రంధి సాధురావు పాల్గొన్నారు.**

## పండగల వేళ అప్రమత్తంగా వుండాలి

### *ఎయిర్‌పోర్ట్ జోన్ క్రైమ్ ఎస్ఐ మన్మధరావు*

కంచరపాలెం : పండగవేళల్లో పండగల వేళల్లో ప్రజలు అప్రమతంగా అప్రమత్తంగా ఉండాలని ఎయిర్ పోర్ట్ జోన్ క్రైమ్ ఎస్.ఐ మన్మధరావు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు మాధవధార ప్రాంతంలో మాధవ స్వామి కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గున్న ఆర్‌పిలకు ప్రజలకు దొంగతనాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించి ఉన్న కరపత్రాలను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు. వ్యక్తిగత భద్రత తోనే దొంగతనాల నివారణ సాధ్యమని అన్నారు ముఖ్యంగా పండగలు, వివాహ శుభకార్యక్రమాలకు వెళ్ళే వారు ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదు వుంచరాదన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తక్షణం సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ రూపొందించిన ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను ప్రతి ఒక్కరు తమ సెల్ ఫోన్లలో అనుసంధానించి పోలీస్ సేవలను వినియో గించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ క్రైమ్ సిబ్బంది తో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



## నేడు విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు

విశాఖపట్నం : విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని, అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని కోరుతూ ఈ నెల 8న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నగర కమిటీ తెలిపింది. ఈ మేరకు సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.చిన్నారి, ఎల్‌జె.నాయుడు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక విద్య కాషాయీకరణ విధానాలు అమలవుతున్నాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానంతో ప్రభుత్వ విద్యను నిర్వీర్యపరిచే కుట్ర సాగుతోందన్నారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను నాశనం చేసేందుకు మోడీ సర్కారు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మరో పక్క రాష్ట్ర వ్యాప్తంగా 16 నెలలుగా స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. వర్సిటీల్లో ఫీజుల పెంపును రద్దు చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి జరిగే బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనారసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మంగళవారం నాడు దర్శించుకున్నారు చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్ప స్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు. వీరి వెంట 72 వ వార్డు వైసీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు లంక సత్తిబాబు దాసరి కనకరాజు నక్కా ఆనంద్ శ్రీనివాస్ వర్మ నందకిషోర్ మంథా కాళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

## రాయితీపై పెరటి కోళ్ల పంపిణీ

నాతవరం : ప్రభుత్వం రాయితీపై పెరటి కోళ్లు పంపిణీ చేస్తోందని మానవాభివృద్ధిశాఖ మండల కోఆర్డినేటర్ రుత్తల శ్రీను అన్నారు. మండల కేంద్రానికి పెరటి కోళ్ల యూనిట్లకు సంబంధించి సామగ్రి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మొదటి విడతగా 125 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కో యూనిట్‌కు లబ్ధిదారుడు రూ.845 చెల్లిస్తే 45 పెరటి కోళ్లు, ఐరన్‌మెస్ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు వెలుగు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# విజయభాను సంపాదకీయం

## యుద్ధభయాలు

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ అగ్రశ్రేణి సైన్యాధిపతి మేజర్ జనరల్ ఖాసీం సులేమానీని ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో అమెరికా డ్రోన్ సాయంతో కడతేర్చటంతో పశ్చిమాసియా అంతటా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అమెరికా దుస్సాహసానికి అంతకు అంత బదులు తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిస్తున్నది. ప్రతీకార చర్యలకు దిగితే తీవ్ర పరిణామాలుంటాయని, ఇరాన్ కీలక స్థానాలన్నింటినీ ధ్వంసం చేసితీరుతామని అమెరికా హూంకరిస్తున్నది. ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉన్నా, ఎప్పుడు ఏ రూపంలో ఎక్కడ దాడులు కొనసాగుతాయోనని పశ్చిమాసియాతో పాటు, ప్రపంచ దేశాలన్నీ ఆందోళన చెందుతున్నాయి. ఇరాన్ అధినేత ఖమేనీకి అత్యంత సన్నిహితుడు, పశ్చిమాసియాలో ఇరాన్ ప్రాబల్యానికి వ్యూహకర్త అయిన సులేమానీని హతమార్చటంతో ఇరాన్ రగిలిపోతున్నది. సులేమానీ హత్యకు ప్రతీకారంగా బాగ్దాద్‌లోని అమెరికా వైమానిక స్థావరం, ఆ దేశ రాయబార కార్యాలయం లక్ష్యంగా రాకెట్, మోర్టార్ దాడులు జరిగాయి. మరోవైపు కెన్యాలోని లమూ తీర ప్రాంతంలోని అమెరికా-కెన్యా సైనిక స్థావరంపై సోమాలియా కు చెందిన అల్-షబాబ్ ఉగ్రవాదులు ఆదివారం దాడికి తెగబడ్డారు. సింబా శిబిరంగా పిలిచే మాండా వైమానిక స్థావరంలోకి చొచ్చుకెళ్లి కాల్పులు జరిపారు. ఉగ్రదాడిని తాము సమర్థంగా తిప్పికొట్టామని కెన్యా సైన్యం అంటున్నా, సైనిక స్థావరాన్ని అధీనంలోకి తీసుకున్నామని అల్ షబాబ్ ప్రకటించటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెంపరితనానికి తాజా ఘటన చాటిచెబుతున్నది. గతంలో ఏ దేశంపైన అయినా దాడికి దిగేముందు సాకుగానైనా ఏవో కారణాలను చెప్పేది. ఇరాక్ మొదలు ఆఫ్ఘనిస్థాన్, లిబియా దాకా అణ్వాయుధాలని, రసాయనిక ఆయుధాలని, ఉగ్ర శిబిరాలని తమ సైనిక జోక్యానికి, దాడులకు సాకులు చెప్పేది. ఆయా దేశాధినేతలు, ప్రపంచదేశాలన్నీ అవేవీ నిజాలు కాదని ఎంత మొత్తుకున్నా పెడచెవిన పెట్టి యుద్ధానికి దిగేది. బాగ్దాద్‌లో సులేమానీపై దాడికి తక్షణ కారణాలేవీ కనిపించటం లేదు. అమెరికా కూడా చెప్పటం లేదు. పశ్చిమాసియాలోని వివిధ దేశాల్లో అమెరికా సైనికులు, పౌరుల మరణానికీ, టెర్రర్ నెట్‌వర్క్ ఊతానికి సులేమానీ కారణమని చెబుతూ అతని కాన్వాయ్‌పై డ్రోన్ దాడిచేసి హత్య చేయటం ప్రపంచా న్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. సులేమానీ ఇరాన్ పాలనా వ్యవహారాల్లో అతి ముఖ్యుడే కాదు, పశ్చిమాసియాలో శాంతిస్థాపనలో అతని పాత్ర తోసిపుచ్చలేనిది. ఇరాక్, సిరియాల్లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులను ఏరిపారేయటంలో అమెరికా సులేమానీ సాహాయాన్నే తీసుకున్నది. అంతేకాదు, ఆయా దేశాల్లో రాజకీయ సుస్థిరతకు సులేమానీ చేస్తున్న క ృషివల్లనే ఏదో స్థాయిలో శాంతి నెలకొంటున్నది. అంతర్గత కలహాలతో అట్టుడుకుతున్న పశ్చిమాసియాలో దేశాల్లో పోరాటకారుల మధ్య సయోధ్యకు సులేమానీ గత కొన్నేండ్లు గా తీవ్ర క ృషిచేస్తున్న విషయం ప్రపంచానికంతా తెలుసు. ఈ స్థితిలో సులేమానీని లక్ష్యంగా చేసుకొని హత్యచేయటం దేనికి సంకేతమో అంతుచిక్కని విషయం. దేశాధినేతలు రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయినప్పుడల్లా అధికారం నిలుపుకోవటం కోసం మిలిటరీ చర్యలకు తెరలేపుతారన్నది ఈ మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణి. ఇలాంటి ఆరోపణలే మోదీ ప్రభుత్వంపై కూడా సర్జికల్ స్ట్రైక్ సందర్భంగా వినిపించటం గమనార్హం. ఈ నేపథ్యంలోనే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మునుపెన్నడూ లేనిస్థాయిలో తీవ్ర రాజకీయసంక్షోభంలో కూరుకుపోయి, అభిశంసనను ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలోనే ట్రంప్ ఈ దాడికి తెరతీశాడని ప్రపంచమంతా భావిస్తున్న స్థితి ఉన్నది. గతంలోనూ ఇలాంటి ఉదంతాలు అమెరికాలో ఉన్నాయి. 1998లో బిల్ క్లింటన్ అభిశంసన, దర్యాప్తు కీలక దశలో ఉన్న సందర్భంలో ఇరాక్‌పై వైమానిక దాడులకు తెరలేపటం చరిత్ర. ఈ విషయంలో డొనాల్డ్ ట్రంప్ కూడా అప్పటి దేశాధ్యక్షులపై విమర్శనాస్త్రాలు సంధించిన ఉదంతాలున్నాయి. రెండో మారు అధికారం కైవసం చేసుకోవటం కోసం ఇరాన్‌తో యుద్ధానికి తలపడే ప్రమాదమున్నదని 2011లో ట్విటర్ వేదికగా ఒబామాపై ట్రంప్ విమర్శలు చేశాడు. కాలం మారింది. సమస్య తనదాకా వచ్చింది. సరిగ్గా ఇప్పుడు ట్రంప్ కూడా అదే చేశాడనే అభిప్రాయం వ్యక్తమవుతు న్నది. తాజా ఘటన నేపథ్యంలో సవాళ్లు, ప్రతిసవాళ్ల మాటలెలా ఉన్నా, ట్రంప్ చేస్తున్న హెచ్చరికలు తీవ్రమైనవి. ఇరాన్ గనుక సులేమానీ మరణానికి ప్రతీకార చర్యలకు దిగితే రెండు లక్షల కోట్ల డాలర్లు వెచ్చించి తయారు చేసుకున్న తమ ఆయుధ సంపత్తిలో అద్భుత, అందమైన ఆయుధాలను ఇరాన్‌పై ప్రయోగిస్తామని ట్రంప్ అనటం జుగుప్సాకరం. తన తుంటరి చేష్టలతో మొదటినుంచీ వివాదాస్పదం అవుతున్న ట్రంప్ విధ్వంసక ఆయుధాలనూ అందమైనవిగా చెప్పుకోవటం విక ృతానికి పరాకాష్ట. దేశాల మధ్య సరిహద్దు సమస్యలు, వాణిజ్య ఒప్పందాల చెల్లుబాట్లు చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి.

# మానసిక ఆనందం అవసరం





సీతమ్మధార : శ్రీ శ్రీ సాయి సరిగమప దైవాలయం వారి ఆధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ వెంకోజీ పాలెంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని సాయి సరిగమప వ్యవ స్థాపక అధ్యక్షురాలు హర్ష వల్లి తెలియజేశారు.

కార్యక్రమంలా సరిగమప కుటుంబ సభ్యులు పి.వి రమణమ్మ ద్యాన ఆవస్యకత. మానసిక ఆనందం గురించి వివరించడం జరిగింది.భిన్నత్వంతో ఏకత్వం.భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని విధ్యార్థులకు సవివరంగా వివరిస్తూ...బాల్యం విధ్యార్థులకు నోటు పుస్తకాలు అందించటం జరిగింది. విధ్యార్థులకు చిరు బహుమతులను అందించుచు భారతదేశ గొప్పతనమేంటో వివరించటం జరిగింది. రంగవల్లికల అంకారంతో విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమం ఆనందంగా సాగింది. కార్యక్రమంలో వెంకొజీపాలెం ప్రధాన ఉపాద్యాయులు అప్పల్నాయుడు ఇతర ఉపాద్యాయ సిబ్బంది విధ్యార్థులు పాలొన్నారు.

కార్యక్రమంనకు పూర్తి సహాయ సహకారాలను అందించినా సరిగమప సభ్యులకు ఉపాద్యాయ సిబ్బంది కి హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతున్నామని హర్ష వల్లి తెలియజేశారు

# 33వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్



అనకాపల్లి : 33వవార్డ్ లో స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో జీవిఎంసీ జోనల్ కమిషనర్ శ్రీ రామూర్తి, శానిటరీ ఇన్సిపెక్టర్ పల్లా.శ్రీనివాసరావు మరియు సిబ్బంది వార్డ్ సచివాలయం సిబ్బంది, వార్డ్ వాలంటీర్లు, వార్డ్ ఇంచార్జిస్ మరియు స్థానిక మహిళలు పాల్గున్నారు వార్డ్ ప్రజలందరూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖపట్నంన్ని మొదటి స్థానంలో ఉంచడానికి మా వంతు క ృషి చేస్తాము అని ప్రతిజ్ఞ చేసారు. స్దానిక ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జీవిఎంసీ అధికారులకు సంఘీభావం ప్రకటించారు.

# జాతీయ రహదారిపై డివైడర్ ను ఢీకొన్న బైక్

## ఇద్దరు యువకులు మృతి





అనకాపల్లి : అనకాపల్లి మండలంలో దారుణం చోటు చేసుకుంది. విశాఖ జిల్లా అనకాపల్లి మండలం కొప్పాక జాతీయ రహదారిపై డివైడర్‌ను బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు పల్లా గోపాలకృష్ణ,పల్లా లక్ష్మణరావులుగా గుర్తించారు. అనకాపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందినవారుగా నిర్ధారించారు. సంఘటన స్థలంలో ఉన్న వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాత్రి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులిద్దరూ తెల్లవారుఝామున మ ృతి చెందారు. దీనీతో కోడూరు విషాద చాయలు అలుముకున్నాయి, కుటుంబ సభ్యులు రోధనలతో గ్రామంలో ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు.ఎదిగి వచ్చిన కొడుకులు దూరమవడంతో దిక్కుతోచని స్దితిలో పడ్డారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




చోడవరం : చోడవరం పట్టణంలోని జ్యోతిరావు పూలే మహాత్మాగాంధీజీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను మంగళవారం అందచేశారు.పులపర్తి సూర్యనారాయణ మూర్తి 13వ వర్ధంతి సందర్భంగా 49 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయ ఆస్థాన నాదస్వర విద్వాంసులు రాయవరపు నానాజీ, పి.నరసింహామూర్తి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెరకు రైతుల బకాయిలు

## తక్షణమే చెల్లించాలి

### జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం



అనకాపల్లి : గత సీజన్ 2018-19 సీజన్ లో తుమ్మ పాల షుగర్ ఫ్యాక్టరీ కి చెరకును తరలించిన రైతుల కు బకాయి ల ను తక్షణమే చెల్లించాలని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షుగర్ ఫ్యాక్టరీ భవితవ్యం, రైతుల, కార్మికుల బకాయిలు చెల్లించాలని తాము గతంలో విజయవాడ లో 11 రోజుల దీక్షలు చేశామని, దాని ఫలితంగా గత ఎమ్మెల్యే పీ లా షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, రైతుల చెల్లింపులు, ఆధునికీకరణ తదితర అంశాలతో సుమారు 33 కోట్ల రూపాయలు విడుదల చేసిన తరువాత ఫ్యాక్టరీ మనుగడ లో వచ్చిందని, గాను గాట కు చెరకు తరలించాలని, తరలించిన చెరకు కు వారంలో పే మెంట్ చేయడం జరుగుతుందని అప్పటి ఎమ్మెల్యే పీ లా, షుగర్ ఫ్యాక్టరీ అధికారులు రైతుల ను కోరడం తో నమ్మి ఇతర ప్రాంతాలకు చెరకు తరలించ కుండా ఫ్యాక్టరీ కి తరలిస్తే మున్నా ల్లా ముచ్చటగా ఫ్యాక్టరీ మూత పడిందని, దీంతో అప్పటి వరకు చెరకు తరలించిన రైతులకు బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. . గడచిన సీజన్ లోనూ మరీ సీజన్ కు గాను రైతులు అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టి చెరుకు పంటను పండించారు అని మరి ఈ రోజు చేతికందిన చెరకు పంటను ఏం చెయ్యాలో పాలుపోకుండగా చెరకు రైతు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే ఫ్యాక్టరీ కాటాలను తెరిపించి ఈ కర్మాగార రైతుల నుండి చెరకును తీసుకొని ఇతర ఫ్యాక్టరీలకు సరఫరా చేయించి గత సీజన్ మాదిరిగానే 2760 రుపాయలు ధరను ఇప్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# శ్రీ క్రిష్ణలీలలు ఆవిష్కరణ



విశాఖపట్నం : గోవిందుని లీలలపై పై గత మూడు రోజులుగా గురజాడ కళాక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ ప్రవచనం చాలా వైభవంగా సాగుతోంది, ఆదిశంకరాచార్యుల విరచితమయిన గోవిందఅష్టకంలొని క్రిష్ణలీలలను నేత్రొత్సవంగా బ్రహ్మశ్రీ శర్మ ఆవిష్కరించారు, వామన అవతార ఘట్టంపై శ్రీ శర్మ చేసిన ప్రసంగం మరియు క ృష్ణాఅవతార ప్రయోజనం విశేషంగా ఆకట్టుకొనది,శనివారం వరకు జరిగే సప్తాహ కార్యక్రమంంలా రేపు సాయంత్రం గోవింద కల్యాన ఘట్టం కడురమ్యంగా జరగబోతోంది అని ఋషిపీఠ సత్సంగ నిర్వాహకులు తెలియచేశారు,

# సకాలంలో నట్ట నివారణ మందులు వేయడం ద్వారా వ్యాధి నిరోధకం పెంచవచ్చు



చోడవరం : గొర్రెలు, మేకలలో సకాలంలో నట్టల నివారణ మందులు వేయడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించవచ్చని చోడవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ టి.చిన్నం నాయుడు, గవరవరం పశు వైధ్యాధికారి టి.ప్రశాంత్ కుమార్ అన్నారు. మండలంలోని ఖండిపల్లి గ్రామంలో 185 గొర్రెలు, 169 మేకలు, భోగాపురం గ్రామంలో 98 గొర్రెలు, 95 మేకలకు మంగళవారం నట్ట నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకం దార్లకు పలు సూచనలు, సలహాలను అందచేశారు.ఈ నెల 12 వరకు జరిగే నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిహెచ్‌సికి రాజాసాగి సూర్యకాంతమ్మ పేరు

కోటవురట్ల : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రాజాసాగి సూర్యకాంతమ్మ పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ఈ కాపీని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్‌ఎస్ సీతా రామరాజు ఆసుపత్రి సూపరిండెంటెంట్ రాజేష్‌కు అందజేశారు. సీతారామరాజు మాట్లాడుతూ ఆసుపత్రికి స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన సూర్యకాంతమ్మ పేరును పెడుతూ ప్రభుత్వం జిఒ జారీ చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం స్థలదాతను విస్మరించి రాజకీయం చేసిందని విమర్శించారు. తంగేడు రాజవంశం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## తాండవ గేట్లకు మరమ్మత్తులు

నాతవరం : తాండవ జలాశయం మెయిన్ గేట్లత పాటు స్పిల్‌వే గేట్లు లీకేజీల పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నామని తాండవ డిఇ రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం నాటి నుంచి ఇంత వరకు గేట్లను బాగు చేయలేదన్నారు. రిజర్వాయర్‌లో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరినప్పుడల్లా గేట్ల వద్ద లీకేజీలు కనిపిస్తున్నాయన్నారు

# నోబెల్ అవార్డు గ్రహీత హరగోవింద్ ఖరోనా జయంతి (జనవరి 9)



హరగోవింద్ ఖరోనా 1922 జనవరి 9 న ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్న ముల్తాన్ జిల్లా రాయపూర్ అనే కుగ్రామంలో జన్మించారు. తండ్రి అదే గ్రామంలో పట్వారీ గా ఉండేవారు. పశ్చిమబెంగాల్ లోని ముల్తాన్ పట్టణంలో ఉన్న దయానంద ఆశ్రమ విద్యా ఉన్నత పాఠశాల లో వీరి విద్యాభ్యాసం ప్రారంభమైంది. పాఠశాల విద్యాభ్యాసం పూర్తయిన తరువాత లాహోర్ లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎస్.సి పట్టా పొందారు. విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేస్తున్న సమయంలో మహాన్ సింగ్ అనే ఆయన ఖరోనా కు పర్యవేక్షకుడిగా ఉండేవారు. 1945 సంవత్సరం లో వీరికి విదేశం వెళ్లి చదువుకోవడానికి భారత ప్రభుత్వ ఉపకారవేతనం లభించింది. దీనితో వీరు ఇంగ్లాండ్ వెళ్లి పి.హెచ్. డి డిగ్రీ కొరకు పరిశోదనలు చేశారు. 1948లో సేంద్రీయ రసాయన శాస్త్రంలో పి హెచ్. డి సాధించారు. తరువాత జ్యూరిచ్ నగరంలో 1948- 1949 మధ్య ప్రొ. వ్లాదిమిర్ ప్రీలాగ్ వద్ద పరిశోదనలు కొనసాగించారు. భారతదేశంలో ఉద్యోగం దొరకక, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం ఇంగ్లాండులో ప్రసిద్ధ శాస్త్రవేత్త నోబెల్ అవార్డు గ్రహీత అయిన అలెగ్జాండర్ టాడ్ వద్ద 1951 నుంచి రెండు సంవత్సరాల పాటు పరిశోధకుడిగా పనిచేశారు. 1952లో కొలంబియా లోని సైమన్ ప్రెజర్ విశ్వవిద్యాలయం లో పనిచేయడానికి వెళ్లారు. 1952లో స్విట్జర్లాండ్ జాతీయురాలైన ఎస్తేర్ ఎలిజబెత్ సిబ్లార్ ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. 1959 లో కెనడా లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిటీష్ కొలంబియా లో చేరి మనిషి శరీరంలో జరిగే జీవ ప్రక్రియల్లో అవసరమైన రసాయనం కో ఎంజైమ్ ఎ అనే రసాయనాన్ని తయారుచేసి అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. 1970లో మసా చుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జీవ శాస్త్రం, రసాయన శాస్త్రం ఆచార్యులుగా పనిచేశారు. మనుషులు, జంతువులలో నీ చిన్న ప్రేవుల్లో అవాసం ఉండే బాక్టీరియా లోని జన్యు నిర్మాణ ప్రక్రియపై పరిశోధించి దాదాపు 2007 జన్యువుల విశేషాలను కనుగొన్నారు. జన్యువుల లోని స్టాప్ స్టార్ట్ ప్రక్రియలను వివరించారు. వీరు జీవరసాయన శాస్త్రంలో విశేష పరిశోదనలు చేసి, జీవులలో వారసత్వంగా సంక్రమించిన లక్షణాలకు కారణ భూతమైన జీన్స్ రహస్యాన్ని కనుగొన్నారు. జీన్స్ సృష్టికి మూలమైన డి ఎన్ ఎ అణువుల మూలాన్ని కనిపెట్టి, కృత్రిమ జీన్స్ లను తయారు చేసే ప్రక్రియను తెలియచేశారు. అంటే భవిష్యత్తు లో మన అభిరుచులకు తగిన జీన్స్ ద్వారా తగిన జీవులను సృష్టించి, వంశపారంపర్యంగా వచ్చే కొన్ని ఇబ్బందులను తొలగించ వచ్చునన్న మాట. ఖరోనా ఈ రంగంలో విశేష కృషి సల్పారు. 64 కొడాన్ లను గురించి అవి గల ప్రోటీన్ ల గురించి చక్కటి సాధికారిక పరిశీలన చేసి, సమాచారాన్ని క్రోడీకరించారు. 1965 అను నిర్మాణాన్ని నిరూపించడం లో ఆయన విజయం సాధించారు. 1968లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి నీ మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో సంయుక్తంగా అందుకున్నారు. 1969లో భారత ప్రభుత్వం ఈయనను పద్మ భూషణ్ తో గౌరవించింది. సహజసిద్ధమైన జన్యువుతో సరితూగే కృత్రిమ జన్యువును సాధించిన అసాధారణ శాస్త్రవేత్త హర గోవింద్ ఖరోనా 2001 నవంబర్ 9 న కన్నుమూశారు.




## నేడు టిఎల్ఎమ్ మేళా ప్రదర్శన

కాత్రేనికోన : కాత్రేనికోన మండలం కాత్రేనికోన జెడ్పీహెచ్ హైస్కూల్ లో నేడు బుధవారం మండల విద్యాశాఖ, కాత్రేనికోన ఆద్వర్యంలో ఉపాధ్యాయులచే తయారు చేసిన ప్రదర్శన నిర్వహించబడుతుందని కాత్రేనికోన మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి వి సత్యప్రసాద్ తెలిపారు. బహుమతులు ఇచ్చేందుకు ప్రధాన కార్యక్రమమునకు గౌరవ ఎమ్మెల్యే మరియు ఇతర ప్రముఖులు హాజరు అవుతారని ఎంఈవో సత్యప్రసాద్ తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఋణాలు మంజూరు చేయాలి

కాత్రేనికోన : కార్పొరేషన్ ఋణాలుకు ఇంటర్వ్యూ లు ముగిసిన నేపథ్యంలో మండల యువత తమకు కార్పొరేషన్ ఋణాలు త్వరగా మంజూరు చేయాలని కోరుతున్నారు.కాత్రేనికోన మండలం లో నిరుద్యోగుల కు ప్రభుత్వం సబ్సిడీ తో కలిపి ఇస్తున్న కార్పొరేషన్ ఋణాలు కు సంబంధించిన ఇంటర్వ్యూ లు పూర్తైనప్పటికీ నిరుద్యోగుల కు లోన్స్ తమకు వస్తాయనే నమ్మకం తక్కువ అనే ధరఖాస్తుదారులు భావిస్తున్నారు.గతంలో బ్యాంకు లకు ధరఖాస్తులు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఒబిసి ఇబిసి అభ్యర్థులకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరిగింది. నిరుద్యోగులు మాత్రం తమకు లోన్స్ ఎప్పుడు వస్తాయనే ఎదురు చూస్తున్నారు.

## బాటలను అభివృద్ధి చేయాలి

గొలుగొండ : పలు గ్రామాల్లో రైతుల వ్యవసాయ కల్లాలకు వెళ్లే బాటలను అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.పలు గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కొలతలు తీస్తున్నారు. కొత్తమల్లంపేట, చోద్యం, గొలుగొండ, విప్పలపాలెం, ఏఎల్‌పురం తదితర గ్రామాల్లో నిర్మాణాలకు అంచనాలు వేస్తున్నారు.

## యోగా రజిత జయంతి సందర్భంగా యోగా కార్యక్రమాలు



భీమునిపట్నం : పతంజలి యోగా రజిత జయంతి తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు యోగా కార్యక్రమాలను నిర్వహించారు. సామూహిక యోగా, సత్సంగం, స్వదేశీ సంకల్పం తదితర యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మెహ్రా మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని, దానిని సరైన దిశలో నడపాలంటే యోగా శిక్షణ తోనే సాధ్యమవుతుందని అన్నారు. హిందీ ఉపాధ్యాయులు, పతంజలి శిక్షకులు టి.ఎస్.వి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ను అలవాటుగా మార్చుకోవాలని, నిరంతరం యోగా సాధన చేయడం ద్వారా విద్యార్థులలో మానసిక పరిపక్వత ఏర్పడి విజ్ఞాన సమపార్జనకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పతంజలి సంస్థ ద్వారా సర్టిఫికెట్ లు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు టి.ఎ సత్యనారాయణ, మురళీధర్, అప్పల నాయుడు, సురేష్ బాబు, ప్రభావతి, సత్యవతి, సునీత, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : స్వామి వివేకానంద 157వ జయంతి సందర్భంగా ఈనెల 10వతేదీన 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యువభారత్ భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు తెలిపారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వామి వివేకానంద జీవితం-యువతకు ఆదర్శం అనే అంశంపై 10వ తేదీన ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల భీమిలి పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు 9440279928 నంబర్ ను సంప్రదించాలనీ అన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల12 వివేకానంద జయంతి రోజున స్థానిక ఎమ్మీఓ కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అయ్యన్నపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

**- మద్యం సేవించి మాట్లాడారా? మతితప్పి మాట్లాడారా? అయ్యన్నను చూసి అసహ్యం వేస్తుంది**

**- ఎమ్మెల్యే గణేష్ ప్రసంగానికి ఆశ్చర్యం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు, పట్టణ ప్రజలు**



- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గణేష్



-పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై తక్షణమే రౌడీషిట్ ఓపెన్ చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం అబీద్‌సెంటర్‌లో అయ్యన్నపాత్రుడు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పెదబొడ్డేపల్లి, శ్రీకన్య కూడలి నుండి అబీద్ సెంటర్ వరకు సాగింది. ముందుగా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అబీద్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు పిచ్చి తగ్లక్‌లా మాట్లాడుతున్నారన్నారు.

పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా అయ్యన్నపాత్రుడు మాట్లాడు తున్నారన్నారు. గత 35 సంవత్సరాలుగా పోలీసుల రక్షణలోనే ఉన్నారన్న విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. గంజాయి స్మగ్లర్ల నుంచి పోలీసులు లంచాలు తీసుకుంటున్నారని చెబుతున్న అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉన్నప్పుడు గంజాయిని ఎందుకు అరికట్టలేకపోయారని విమర్శించారు. అయ్యన్న మంత్రిగా ఉన్న సమయంలోనే నర్సీపట్నాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏడు నెలల కాలంలో మంచి పాలన అందిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో 4లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు.

ఒక్క నర్సీపట్నం నియోజకవర్గంలోనే సుమారు 2వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని, గడిచిన ఏడు నెలల కాలంలో నవరత్న పథకాల్లో భాగంగా అమలు చేయడంతో పాటు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై టి.శ్రీనుకు అయ్యన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మండల రూరల్ పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన పరిశ్రమల స్థాపన పై జరిగిన అవగాహన సదస్సులో ఎస్ బి ఐ ఎల్ డి సి డైరెక్టర్ జనరల్ మేనేజర్ ఏ వి ఎస్ ఎన్ మూర్తి పాల్గొని నూతన పరిశ్రమల స్థాపనకు తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు రాయితీలను ఎం ఎస్ ఎంఈడిఐసి కె.వి ఐ సీ వంటి అనేక సంస్థల ద్వారా యువకులకు అందజేస్తుందని విద్యార్థుల్లో నూతన పరిశ్రమ స్థాపన పై గల సందేహాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ గణేష్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థుల్లో నూతన పరిశ్రమల స్థాపనకు కావలసిన సామర్థ్యాలను నైపుణ్యా లను పెంపొందించి తద్వారా అనేక మందికి ఉద్యోగ కల్పనకు దేశ ఆర్థిక వ్యవస్థ పెంపొం దించుటకు సోపానాలు ఏర్పాటు చేయుటకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ప్రియాంక ఐ రవికుమార్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఎస్ రాఘవ రావులు పాల్గొన్నారు.

## 31వవార్డులో ప్రజాదర్బార్ కార్యక్రమం



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమం 15, 31, 44వార్డులలో సంబంధించిన ప్రజల సమస్య లను పరిష్కరించాలని ఆకాంక్షతో ఏదైనా అత్య వసర సమస్య ఎదురైతే తక్షణమే సమస్యల వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను క్లియర్ చేస్తున్నారు. మంగళవారం ప్రధానంగా చాకలిపేట, రైల్వే న్యూ కాలనీ లో కమ్యూనిటీ హాల్ సచి వాలయానికి ఇవ్వకుండా మినహాయింపు కొరకు గణేష్ రజక సమాఖ్య సంఘం నాయకులు న్యాయం చేయాలని కోరారు.

అమ్మఒడి, కొత్త రేషన్ కార్డ్స్, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంనకు 15వవార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వార్డ్ ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 44వార్డ్ ప్రెసిడెంట్ ఈరోతి చిన్ని కుమార్, కొల్లి రమేష్, నాగేశ్వరరావు, వీరా రావు బుజ్జి, జె.కృష్ణ, కోటేశ్వర రావు, అన్నపూర్ణ, రాజు, దేవి, రమేష్, మహేష్,శివ ప్రసాద్, కీర్తి ప్రసాద్, చింతకాయల వాసు, రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

---

**IN THE HONOURABLE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**M.O.P.719/2019**

Between :
Smt.Gogada Ravanamma ...Petitioner
And:
Sri Pathivada Trinadha Rao and 2 others ...Respondents

**M.O.P.NOTICE**

To
**RESPONDENT No.1**

Sri.Pathivada Trinadharao,
S/o.Late Sitha Ramayya, R/at D.No.14, Idhira Nagar, Gopalapatnam, Prahaladhapuram, Visakhapatnam. (Driver of Van bearing Registration No.AP 07 W 8133)

Please take notice that the petitioner herein has filed the above M.O.P.719/2019 on the file of XI Additional District Judge Court at Visakhapatnam against you and other respondents for claiming damages and compensation and the same was posted to **30-01-2020** for your appearance. You are hereby directed to appear in the Honourable Court either in person or through duly instructed advocate on **30-01-2020 at 10.30 A.M.** in the above court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**K. SASIBHUSHANA RAO**
**ADVOCATE,**
**D.No.14-7-5/1/G,**
**Flat No. 203,**
**Varaprasad Enclave, Anthony Nagar,**
**Maharanipeta, Visakhapatnam-2.**
**Cell : 9396219743; 9440387925**

---

**IN THE HONOURABLE COURT OF THE Ist SPECIAL MAGISTRATE AT VISAKHAPATNAM.**
**C.C No.33/2015 Criminal M.P. No. 3035/2019**

Between:
Meesala Chandra Rao ...Complainant
And
Budha Nuka Raju, S/o Late Appa Rao, Hindu, aged 40 years, Door No. 49-26-32/1, Madura Nagar, Seethammapata, Visakhapatnam. ...Accused.

**NOTICE**

Please take notice that the above named Complainant has instituted the above case against you and the same stands posted to **06-02-2020** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the in the Honourable court of the Ist special magistrate at Visakhapatnam. C.C.No.33/2015 in Criminal M.P.No.. 3035/2019 at **10.30 A.M.** Senior civil Judge court failing which the matter will be heard and determined in your absence Accused. summons as per LAW.

**Address for service:**
**Smt. Konathala Jaya**
**Sri. K. Premananda Rao**
**Sri. Anil Babu K.R**
**Advocates**
**Visakhapatnam.**

---

**IN THE HON'BLE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S.359/2018**

Between :
Mylapalli Simhachalam & others …Appellants
And
Kandipilli Appa Rao & others …Respondents

**SUMMONS TO RESPONDENTS 1 TO 3**

To,
**Respondent No.1 :**
**Kandipilli Appa Rao,** S/o.Late Sri Narasimhulu,
R/at.Chinna Uppada Village,
H/o. Chepala Uppada, Bheemunipatnam Mandal,
Visakhapatnam District.
**Respondent No.2** :
**Kandipilli Appalaraju,** S/o. Sri Apparao, Rest-do-
**Respondent No.2** :
Kandipilli Manohari, W/o. Sri Appalaraju, Rest-do-

As the summons sent to you for your appearance before the Hon'ble Court on several occasions returned un-served, the Hon'ble Court ordered summons to you by way of substituted service. Hence you are hereby informed that the above matter stands posted to **31-01-2020** for your appearance before the above Hon'ble Court either in person or through duly authorized agent by **10:30 A.M.** If you fail to appear as aforesaid, the above matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**R. PRADEEP**
Advocate
Visakhapatnam.
**Cell:9985617892**

---

**IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE, AT : VISAKHAPATNAM**
**I.A.403/2019 in O.S.437/2017**

Between :
Smt. L. Neelima, Rep. by her GPA Holder
Sri Locherla Ramanaji …Petitioner/Plaintiff
And
Sri. Bantupalli Siva Rama Krishna Madan Mohan Tilak (Died) and 2 others ...Respondents

**NOTICE**

To,
**Respondent No.2 :**
**Smt. Bantupalli Aruna,** W/o. Late. Bantupalli Siva Rama Krishna Madan Mohan Tilak, D/o. Sri. Basuru Damodhara Rao, R/at. Plot No. 446, Lakshmi Sai Nilayam, Visalakshi Nagar, Visakhapatnam.
**Respondent No.3** :
**Smt. Bantupalli Sowmya,** D/o. Late. Bantupalli Siva Rama Krishna Madan Mohan Tilak, R/at. Plot No. 446, Lakshmi Sai Nilayam, Visalakshi Nagar, Visakhapatnam.
…Respondents / Proposed Defendants

Please take notice that the petitioner / plaintiff filed the above application for bringing you on record in the suit as defendants-2 & 3 respectively, being the legal representatives of the deceased 1st defendant, and the same is coming up for your appearance on **30-01-2020,** therefore you are required attend before the Court on that day either personally or through your counsel, else the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**N. SAI KRISHNA**
Advocate,
Visakhapatnam,
**Cell:7780253932**

---

**IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S.236/2018**

Between :
Vemulapalli Priyatham & another …Appellants
And
Ronda Madhusudhana Reddy & others …Respondents

**NOTICE**

To,
**Respondent No.1:**
**Ronda Madhusudhana Reddy,** S/o.Late Poli Reddy, Hindu, aged 44 years, (Mentally ill- Person The Mental Health Act-1987, (Rep. by his brother, and next friend Sri Ronda Srinivasa Reddy) Residing at House No. 7-26, Kotireddy Street, Near Nagarjuna Hospital, Kanuru, Vijayawada-520007, Krishna District.

Please take notice that the appellant herein has filed the above Appeal against you and other respondents you are therefore required to appear in person or through duly instructed Advocate/Pleader at **10:30 A.M.** on **03-02-2020** in the above Court to answer all material questions, and in case of your failure to do so, the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**MUNJETI SIVA RAMA KRISHNA**
Advocate
Visakhapatnam.
**Cell: 9848312439.**

---

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.366/2018 in O.S.89/2018**

Between :
Smt. Puvvada Sridevi …Petitioner/Plaintiff
And
M/s. Banjara Hospitalities Private Limited, Rep. by its Managing Director Sri P. Prabhakar Reddy & another …Respondents/Defendants

**NOTICE**

To,
**R-1 & D-1** :
M/s. Banjara Hospitalities Private Limited,
Rep. by its Managing Director Sri P. Prabhakar Reddy
Having its registered office at D.No.1-3-1036/3/1,
Gandhi Nagar, Hyderabad.

Please take notice that the above I.A. and Suit are filed against you by petitioner / plaintiff for interim relief, under Order XXXVIII rule-5 of CPC and recovery amount & other reliefs and the matter stands posted to **22-01-2020** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-01-2020 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**P. SRINIVAS,** Advocate
D.No. 45-57-9,
Narasimha Nagar,
Akkayyapalem.
Visakhapatnam,
**Cell :9848339550**

## సంక్రాంతి పండుగ సందర్భంగా

# జూదపు కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

**ఆర్డీవో ఎస్.మల్లిబాబు**



పెద్దాపురం : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్‌లో జూదపు కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో డివిజన్ లోని పోలీసు అధికారులు, తహసీల్దార్లు,ఎక్సయిజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు జూదపు కోడిపందాల నిషేధంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ సూచన మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా డివిజన్ లో ఎటువంటి జూదపు కోడిపందాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో తహశీల్దార్,ఎస్సై, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, వెటర్నరీ డాక్టర్లతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కమిటీగా ఏర్పడాలని తెలిపారు. గత సంవత్సరంలో జూదపు కోడిపందాల బైండోవర్ కేసులు వుంటే సీఆర్పీసి 110ఇ కేసుకు సంబంధించిన వివరాలను తయారు చేయాలని అన్నారు. జూదపు కోడిపందాలు నిర్వహించడం, వాటిలో పాల్గొన్న వారు, కత్తులు తయారుచేసే వారిపై కేసులు కూడా ఉంటాయని తెలిపారు.1960 మరియు 1974 జంతు హింస నిషేధ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గుండాట, అశ్లీల న ృత్యాల ప్రదర్శనపై కూడా కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని తహసీల్దార్లు 144 సెక్షన్ రేపటి నుండే అమలుచేసి 25 వ తేదీ వరకు కొనసాగించాలని తెలిపారు.జూదపు కోడిపందాల నిషేద కేసుల చట్టాలపై గ్రామాల్లో అవగాహన క్యాంపులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంతేకాకుండా ప్రచార మాధ్యమాల ద్వారా తెలియ జేయాలని అన్నారు. కోడిపందాలకు సంబంధించిన సమా చారం తెలిస్తే కమిటీ అక్కడకు వెళ్లి చర్యలకు సంబం ధించిన వీడియోక్లిప్పింగ్స్ ను తీయించాలని,వీటికి సంబం ధించిన ప్రతీ పైలును భద్రపరచాలని సూచించారు. జూదపు కోడిపందాలు తోటల్లోనూ, కెనాల్ ప్రాంతాల్లోను,స్కూళ్ల ఆవరణలోను జరుగుతుంటాయని, వీటికి సంబంధించిన అధికారులు నిఘా ఉంచాలని అన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని, చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడి కేసులకు బలి కారాదని ఆర్డీవో కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాల పై నిఘా ఉంచామని చెప్పారు. గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, విఆర్వో జూదపు కోడిపందాలు జరుగుతున్నట్లైతే పోలీసు వారికి సమాచారం తెలియజేయలన్నారు.ఎక్కువగా కెనాల్, తోటల్లో కోడిపందాలు జరుగుతుంటాయని, వీటిపై కూడా నిఘా పెట్టడం జరిగిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ప్రతీ ఒక్కరూ పాటించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ కోరారు.ఈ కార్యక్రమానికి ముందు డివిజన్లలోని ఇరిగేషన్ అధికారులు, తహశీల్దార్లతో ఆర్డీవో సమావేశమై 12 మండలాల్లోని ఇరిగేషన్ కు సంబంధించిన వినియోగంలో లేని భూములను గుర్తించి,ఆ భూములను నవరత్నాలలో భాగంగా ఇళ్ల స్థలాలకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ 510 జీవో ప్రకారం స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.డివిజన్ లో తుని,గండేపల్లి, ఏలేశ్వరం, పెద్దాపురంలోని జి.రాగంపేట భూములకు సంబంధించిన ఇరిగేషన్ అధి కారులు తనిఖీ చేసి నివేదికను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తహశీల్దార్ పద్మావతి, డివిజన్లోని తహశీల్దార్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పెద్దాపురం ఎస్సై సురేష్, డివిజన్లోని ఎస్సైలు, ఏవో చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ఘనంగా లక్ష్మీనృసింహాస్వామి కళ్యాణం

### పులకించిన భక్త జనం



చోడవరం : మండలంలోని నర్సాపురం గ్రామంలో వరాహ లక్ష్మి నృసింహాస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. జై శ్రీమన్నారాయణ భక్త బృందం, గ్రామ పెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిపి మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, సాయంత్రం స్వామి వారి తిరువీధి ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ మన్నారాయణ మాలధారుల భజనలు, స్థానిక మహిళలు కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 45 కిలోల నల్లబెల్లం 5 లీటర్ల నాటు సారాయి స్కూటీ పై అక్రమ రవాణా

- ఒక ముద్దాయి అరెస్టు - హోండాఏక్టివా స్కూటీ స్వాధీనం



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఎంఆర్‌కె. దాస్ ఆధ్వర్యంలో రంగంపేట మండలం ముకుందవరం గ్రామంలో రూట్ వాచ్ నిర్వహించగా సారాయి కాపుకుఉపయోగించే 45 కిలోల నల్ల బెల్లం 5 లీటర్ల సారాయి అక్రమంగా స్కూటీ పై రవాణా చేస్తున్న కేతా శ్రీను ముకుందవరం అను వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిచడమైనది. ఈ దాడుల్లో దాస్ తాతారెడ్డి సుభాని తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బంద్ ప్రశాంతం



కొయ్యూరు : మండల కేంద్రాల్లో రాజేంద్రపాలెం గ్రామంలో జేఏసీ నాయకులు తలపెట్టిన బంద్ రెండవ రోజు ప్రశాంతంగా ముగిసింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ఈ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పీసా కమిటీని అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో బినామి గిరిజనులు ధ ృవ పత్రాలను రద్దు చేయాలని కోరుతూ, నినాదాలు చేశారు.. స్థానిక సంస్థలలో ఆదివాసీలు గిరిజనులు మాత్రమే ఎంపీటీసీ జడ్పీటీసీ లు కేటాయించాలన్నారు. మధ్యాహ్నం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సీదరీ సన్యాసిరావు, పోతురాజు బాలయ్య, దట్టం ప్రసాదు, సుంద్రు కృష్ణ, లకే సురేష్, ఓ సత్యనారాయణ, నర్సి పాపారావు, నర్సి క ృష్ణ, అశోక్ కుమార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు. బంద్ ప్రభావంతో వ్యాపారస్థులు స్వచ్ఛందంగా మూసేశారు, ప్రైవేటు, ఆర్టీసీ బస్సు సైతం ఆగిపోయాయి. గిరిజన మండల నాయకులు సూరిబాబు,, గోకిరి చిన్నారావ్, వార నూకరాజు, పొట్టి క సత్యనారాయణ, పాడి లోవరజు , సోమ గాంధీ, బల్ల ప్రసాద్, కురుజు శ్రీను, మొల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా, స్థానిక సీఐ వెంకటరమణ, మంప ఎస్ఐ కే సన్నిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్.ఎస్. విభాగం-2 ఆద్వర్యంలో భీమిలి మండలం గొల్లల తాళ్ళవలస లో ఎన్ ఎస్ ఎస్ సేవా శిభిరం లో నాలుగవ రోజు మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ అనాధ బాలల సంరక్షణ కేంద్రం వద్ద ఆ ప్రాంతం అంతా పరిశుభ్రం చేసారు . అనంతరం అక్కడ ఉన్న పి. హెచ్. సి వైద్యులు డాక్టర్ మల్లికార్జున రావు సిబ్బంది తో గ్రామ ప్రజలందరికి వైద్య శిబిరం నిర్వహించారు.అనంతరం జీవన నైపుణ్యం పై ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ డి ఓ డాక్టర్ పి. శ్రీనివాసరావు జీవన నైపుణ్యాల పై వాలంటీర్ల అందరికి అవగాహన కలిపించారు. ఈకార్య క్రమం లో ప్రొగ్రాం అధికారిని డాక్టర్ జి.నాగలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి డైట్ స్థలం అక్రమణకు ప్రయత్నం



భీమునిపట్నం : భీమిలి డైట్ హాస్టల్ కి నేరెళ్ళ వలస లో 1989-90 లో సుమారు 7.40 ఎకరాల స్థలం ను కేటాయించారు.అందులో కొంత భాగం లో భవనాలు నిర్మించారు. అందులో హస్టల్ విద్యార్థులు ఉంటున్నారు. మిగిలిన ఖాళీ స్థలం ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించాడానికి ప్రయత్నం చేయగా వారిని డైట్ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి, డైట్ సిబ్బంది అడ్డగించి వారి మీద భీమిలి తహసీల్దార్ కి, సి ఐ కి పిర్యాదు చేశారు.

## స్వయంభూ విఘ్నేశ్వర ఆలయ హుండీ లెక్కింపు



చోడవరం : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయ హుండీని దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం లెక్కించారు. నవంబరు 12 నుంచి, జనవరి 7 వరకు 1లక్షా, 48 వేల237 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి.సత్యనారాయణ మూర్తి తెలిపారు.

దేవాదాయశాఖ ఇనస్పెక్టర్ వి.శ్రీనివాసరాజు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ హరి సేవకులు, అర్చకులు కొడమంచిలి వెంకటరావు, చలపతిరావు, సంగీస మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ప్రశాంతంగా ముగిసిన 48గంటలు ఏజెన్సీ బంద్




అనంతగిరి, ఏజెన్సీలో గిరిజన చట్టాలు హక్కులు పటిష్టంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది 48 గంటల బంద్ విశాఖ మన్యంలో విజయవంతంగా ముగిసింది తొలిరోజు సోమవారం పూర్తిగా విజయవంతంగా ప్రశాంతంగా జరగిన, రెండో రోజు కూడా అదే తరహాలో ముమ్మరంగా సాగింది ఏజెన్సీ 11 మండలాల్లో అన్ని గ్రామాల్లో బందు వాతావరణం స్పష్టంగా కనిపించింది మునుపెన్నడూ లేని విధంగా అరకు అంటే టూరిజం కలిగిన ప్రధాన కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లోనూ వ్యాపార సముదాయాలు పాఠశాలలు బ్యాంకులు మూతపడ్డాయి ప్రభుత్వ కార్యాలయాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయి,సోమ, మంగళవారంలో జరగాల్సిన వారపు సంతలు జరగలేదు ఈ సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు గిరిజన నాయకులు ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేస్తూ రాత్రింబవళ్ళు రహదారిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతంగా జరిగింది గత రెండు రోజులుగా కనీసం పాల ప్యాకెట్ కూడా దొరకని పరిస్థితి నెలకొంది ఆర్టీసీ ప్రైవేటు వాహనాలన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి బందు సందర్భంగా ఉద్యోగులు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన సంఘం నాయకులు బందుకు పిలుపు ఇవ్వగా అన్ని వర్గాల వారు బందుకు సహకరించారు గిరిజనులు తమ హక్కులను కాపాడడంలో భాగంగా ఈ బంద్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు మన్యం బందు విజయవంతం చేసేందుకు గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచి రహదారులపై బైఠాయించి ర్యాలీలు నిర్వహించారు చిన్నా పెద్దా ఆడా మగా తేడా లేకుండా ఆదివాసి జై ఆది వాసి నినాదంతో ముందుకు సాగారు ఉద్యోగులు కార్మికులు ఏకతాటిపైకి గిరిజనుల హక్కులను కాపాడేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని మైనింగ్ మాఫియా ను తరిమికొట్టాలని ప్రధానంగా డిమాండ్ చేశారు అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో గిరిజనులకే ఎమ్పీటీసీ, ఎమ్పీపి, జెడ్పీ టీసీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ బందుకు అనంతగిరి మండలంలో గల అన్ని పార్టీల వారు ముక్తకంఠంతో ప్రకటించగా ఇంకార్యక్రమమలో పాల్గొన్న శెట్టి గంగాధర్ స్వామి మాట్లాడుతూ అనంతగిరి మండలంలో మైనింగ్ మాఫియా చొరబడ్డారని ఇప్పటికే పెద కోట పంచాయతీ కుడియా, గ్రామంలో మైనింగ్ తీస్తున్నారని అలాగే %ఝుశ్రీఝం% పంచాయతీ నిమ్మలపాడు లో కూడా మైనింగ్ మాఫియా అక్క ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భీంపోలులో మైనింగ్ వలన పంటపొలాలు బీడుగా తయారవు తాయని అడవి ని నమ్ముకున్న అడవి బిడ్డలను ఆ మైనింగ్ కూడా మన గిరిజనులకు ఎదగాలని ఇలా జరగాలంటే గిరిజనులు అందరు ఏక తాటిపై ఉండి మైనింగ్ మాఫియాని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు, బొర్ర గ్రామంలో హోటల్, బొర్రా గుహలు మూతపడ్డాయని, జేఏసీ నాయకుల్ను జ న్ని అప్పారావు మాట్లాడుతూ సోమవారం మంగళవారం ఏజెన్సీ బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా, జరిగిందని ఎటువంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో,బ్రో, సంస్థ స్థానిక జేఏసీ నాయకులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు, ఎట్నుంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అనంతగిరి పోలీసు వారు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

- గ్రామ వాలంటరీల సేవలను వినియోగించుకోండి
- ప్రజలకు జవాబుదారి పాలన అందించడమే వైసీపి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి అవంతి శ్రీనువాసరావు



కంచరపాలెం : మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి అవంతి శ్రీనువాసరావు పేర్కొన్నారు.ఈ మేరకు జీవీఎంసీ పరిధి మురళీనగర్ 38 వ వార్డు 132 .5 లక్షలు అలాగే 39 వ వార్డు మాధవధార ప్రాంతంలో 92 .5 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివ ృద్ధి పనులకు ఆయన మంగళవారం సాయంత్రం మాధవధార మాధవ స్వామి కల్యాణ మండపంలో శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో భాగంగా శిలా పలకాన్ని ప్రారంబించిన ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ ప్రజ సేవకే వార్డులో సచివాలయం కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని , అందులో సెక్రెటియేట్ కార్యదర్శులను నియమిచడం జరిగిందన్నారు . ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ సేవలను పొందేందుకు కార్యాలయాల ఎంతగానో దోహదపడతాయన్నారు .

వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీరిలు జవాబుదారీ తనంతో విదులు నిర్వహించాలని సుచించారు .

ప్రస్తుతం నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే గంటా టేకింగ్ లో ఓడిపోయిన ఎమ్మెల్యే కంటే ఎక్కువగా కూడా మన ప్రజల కు సువలందిస్తూ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పాటు పడుతున్న వైసిపి ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె రాజుకు ఈసందర్భంగా అబినందనలు తెలియజేశారు.

మన ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రల ప్రజకు ఇచ్చినా ఒక్కొక హమీ నెరవేర్చుకొని వస్తున్న విషయన్ని గుర్తు చేశారు.

ఉత్తరాంధ్ర అంటే చాలా మందికి చిన్నచూపని గత పాలకులు హయం నుండి ఉత్తరాంధ్ర ఇప్పుడు కూడా నిర్లక్ష్యానికి గురి అయ్యింది భాష గురించి మరి మహిళల పరిస్థితి అలాంటి పరిస్థితుల్లో మనకు గుర్తింపు గౌరవం ఇచ్చిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి కూడా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎందుకంటే చంద్రబాబు నాయుడు విశాఖ జిల్లాలో 15 సీట్లు ఉంటే నాలుగు గెలిపించిన కూడా చాలా అక్కసు వెల్లగక్కుతున్నారన్నారని విశాఖ జిల్లా చేసిన తప్పేంటి అని ప్రశ్నించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో వైసీపి ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం, ఏ.ఈ గుప్తా స్థానిక వైసీపి నాయకులు, గ్రామ వాలంటరీలు, వైసీపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి 19 న పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేయాలి : వైద్యాధికారిణి ఆడారి కనకమహాలక్ష్మి

అచ్యుతాపురం : జనవరి 19 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమమును విజయవంతం చేయాలని పిహెచ్ సి వైద్యాధికారిణి ఆడారి కనకమహాలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్ర ఆవరణలో జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెలలో జరిగె పల్స్ పోలియో కార్యక్రమం పై ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు . అలాగె మిషన్ ఇంద్రధనుస్ ద్వారా పిల్లలందరికి టీకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి కె వేణుగోపాల్, పి హెచ్ ఎన్ ప్రమీలా కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు పి ఏరుకునాయుడు, టి అనురాధ, ఎం ఎల్ హెచ్ పి లు గాయిత్రి, తేజ , ఆరోగ్య సహాయకులు, ఏ యన్ ఎం లు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్ నిర్ణయం హర్షనీయం

# 3 రాజధానులతో ప్రాంతాలు అభివృద్ధి

### ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్

కాకినాడ: రాష్ట్రంలో 3 రాజధానులతో ప్రాంతాల అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం హర్షనీయమని ఏపీమాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ పేర్కొన్నారు.ఆర్అండ్ బి అతిథి గృహంలో మాల ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశంలో రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 3రాజధానులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న జగన్ నిర్ణయాన్ని స్వాగతించ కుండా కొంత మంది స్వార్ధపరులు రాద్ధాంతం చేయడం హేయమైన చర్య అన్నారు.సుదూర ప్రాంతమైన శ్రీకాకుళం, విజయనగరం వాసులకు విశాఖ పట్టణం సచివాలయం ఉండటం ఇటు తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల వారికి దగ్గరగా ఉంటుందని అనేక మంది ఉద్యోగులు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ముఖ్యంగా మంగళవారం ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డి గన్ మేన్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని రాజశేఖర్ డిమాండ్ చేసారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌడీల్లా వ్యవహరించడం పద్దతి కాదన్నారు. ప్రభుత్వ ంపై, ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.అమరావతి అవినీతి పై సీఎం సమగ్ర దర్యాప్తు చేసిఅక్రమార్కులను కఠినంగా శిక్షించాలన్నారు.అలాగే రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్‌లో చాలా అవినీతి జరిగిందని సిఫార్సు లేఖలో ప్రాధాన్యత తప్ప విజమైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయలేదని రుణాలు కొరకు కార్పోరేషన్ చుట్టూ తిరుగుతున్నారని



ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులుటివివిఎస్-ఎస్.ప్రకాష్,ఎన్.ప్రకాష్,ఎన్.రాజా ప్రభాకర్, మహిళా ఉద్యోగ సంఘం నాయకురాలు రమణి,టి.సరోజిని, సుబ్బలక్ష్మి ,శైలజప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బోదవ్యాధి నివారణకు డిఇసి మాత్రలు తప్పనిసరి

### కలెక్టర్ మురళీధర్ రెడ్డి

కాకినాడ : బోధవ్యాధి దోమలు కుట్టడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు జిల్లా ఫైలేరియా శాఖ పంపిణీ చేసే డిఇసి,ఆలబెండజోల్ మాత్రలు ఒక్క మోతాదు ప్రతి ఒక్కరు మింగాలని జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి అన్నారు. కలక్టరేట్‌లో ఫైలేరియా శాఖ ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి కలక్టర్ అధ్యత వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ బోధ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వచ్చే ఫిబ్రవరి10న మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహించి అందరికి డిఇసి,,అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారన్నారు. ఈ మాత్రలు రెండు సం॥లలోపు దాటిన వారందరు వేసుకోవచ్చునని, ఆహారం తిన్నతరువాత ఈ మాత్రలు మింగాలన్నారు. 2సం॥లలోపు పిల్లలు,గర్భిణీ స్త్రీలు తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారు ఈ మాత్రలు



మింగరాదన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం గోడపత్రిక విడుదల చేసారు.ఈ సమావేశంలో ఫైలేరియా మెడికల్ ఆఫీసర్ సుమతీదేవి జెడ్పీసిఈఓఎం.జ్యోతి,డిఇఓఎస్.అబ్రహం,వ ంహిళ శిశు సంక్షేమ శాఖ పిడి బి.సుఖ జీవన్ బాబు, వైద్యఆరోగ్యశాఖాధికారులు, మున్సిపల్ కమీషనర్,తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నయనానంద దాయకముగా శ్రీ సత్యదేవుని ఉత్తరద్వార దర్శనం

- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ స్వామి,అమ్మవారు
- ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి,అమ్మవార్లను దర్శించిన ఈవో త్రినాధరావు దంపతులు,చైర్మెన్ ఐ.వి.రోహిత్



అన్నవర....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారు కొలువైన రత్నగిరిలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వారంలో విష్ణుమూర్తి స్వరూపుడైన శ్రీ సత్యదేవున్ని దర్శించుకుంటే సకలపాపాలు తొలగి ఆయురారోగ్యములతో జీవిస్తారని భక్తుల విశ్వాసం.సత్యదేవుని ప్రధాన ఆలయంలో సుగంధ భరితమైన పుష్పాలంకరణతో తీర్చి దిద్దిన ప్రత్యేక మండపంలో ఉత్తర దిక్కు దిశగా రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవుడు శేషతల్పంపై శయనిస్తున్న విష్ణు మూర్తిగా,దేవేరి అనంతలక్ష్మి అమ్మవారిని స్వామివారి పాదాలు సుతిమెత్తగా ఒత్తుతున్న లక్ష్మిదేవిగా అర్చక స్వాములు అలంకరించారు.అయితే

తెల్లవారు జామున 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రధాన ఆలయంలో శ్రీ స్వామి,అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో వేద పండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్తర ద్వార దర్శనంలో శ్రీ స్వామివార్ని దర్శించుకోడానికి సోమవారం ఉదయం వేకువ జామున 5 గంటల నుండి 11 గంటల వరకు వేలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ స్వామి,అమ్మవార్లను దర్శించు కున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వెండి తిరుచ్చిపై ఆశీనులను చేసి స్వామివారి ప్రదాన ఆలయం చుట్టూ భక్తుల గోవిందనామ స్మరణల మద్య ప్రదక్షిణం గావించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,పిఆర్వో కొండలరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి తగిన ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏఈవో ఎంకెటిఎన్‌వి ప్రసాద్,పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్ లక్ష్మణ స్వామి, అనకాపల్లి.ప్రసాద్,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ మరియు అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.




## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అరెస్ట్ కు నిరసన

- నిరసనలో పాల్గొన్న యనమల, వరుపుల




అన్నవరం....తూ.గో.జిల్లా అన్నవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆయన ను వెంటనే విడుదల చేయాలని అన్నవరం లో తుని నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జి యనమల.కృష్ణుడు,ప్రత్తిపాడు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వరుపుల.రాజా ఆధ్వర్యంలో మంగళవారం నిరసనను తెలియజేస్తూ లోకేష్ ను వెంటనే విడుదల చెయ్యాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండలం టీడీపీ నాయకులు బద్ది.రామారావు, వెన్నా.శివ, రాజాల.చిట్టిబాబు,మడ్డు. వీరబాబు,సరమర్ల. మధుబాబు,పలివెల.సతీష్, బండారు.సురేష్,మెరపల.నర సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేతన బకాయిలు చెల్లించకపోతే ఆకలి దీక్షలు

### -మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల

### -సంక్రాంతికి ముందే వేతనాలకు అడిషనల్ కమీషనర్ హామీ

కాకినాడ: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు, 100 మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థలలో సిఎఫ్ఎంఎస్ పుణ్యమా అని గత 4 నెలలుగా వేతనాలు అందక పస్తులతో అర్ధాకలితో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల కృష్ణారావు తీవ్రంగా విమర్శిం చారు.తక్షణం ప్రభుత్వం దీనిపై స్పందించపోతే వారం రోజుల్లో అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు




ఆకలిదీక్షలను నిర్వహిస్తామని,దశల వారీగా ఆందోళనలను నిర్వహిస్తామని ఆయన స్పష్టంజేసారు. మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత నాలుగు నెలల బకాయివేతనాలను తక్షణం చెల్లించాలని, ఆరోగ్యభద్రత అలవెన్సును, గత సంవత్సరం ఆగస్టు 15 నుండి బకాయిలతో చెల్లించాలనీ,సిఎఫ్ఎంఎస్ నుండి కార్మికులకు విముక్తి చెయాలనీ, రిక్షాకార్మికులకు ఇయస్ఐ ను వెనువెంటనే వర్తింపజేయాలని, కిర్ల డిమాండ్‌చేసారు.

అలాగే పార్క్ మొబైల్ కార్మికులకు 10 నెలల బకాయివేతనాలను చెల్లించాలనీ,151 జి.ఓ ప్రకారం 16 నెలల బకాయి వేతనాలను చెల్లించాలనీ,రెగ్యులర్ కార్మికులకు జిపిఎఫ్ వర్తింపజేయాలనీ ఆయన కోరారు. అనంతరం అడిషనల్ కమీషనర్ నాగనరసింహారావుకు వినతిపత్రాన్ని అందజేసారు. దీనిపై స్పందించిన అడిషనల్ కమీషనర్ మున్సిపల్ శానిటరీ వర్కర్స్ సమస్యలపై తమకు సానుభూతి ఉందని సంక్రాంతికి ముందే వీరికి వేతనాలు చెల్లించేందుకు తమ పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పార్క్ మొబైల్ కార్మికులకు 10 నెలల బకాయివేతనాలను చెల్లించే అంశాన్ని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆయన తెలియజేసారు. వేతనాలను ఇవ్వకుండా సంబంధిత కాంట్రాక్టర్ ఆకుల రాజుబాబు భయపెడుతున్న అంశాన్ని ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ కు కిర్ల తెలియజేసారు.దీనిపై కూడా చర్యలు తీసుకుని మున్సిపాల్టీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు.ఈ ధర్నా, ఆందోళన కార్యక్రమాలకు మీసాల అనంతరావు,కిషోర్ ,లోవతల్లి, పిఎస్‌వి ప్రసాద్,బొబ్బిలి శ్రీనివాసర రావు, లక్ష్మణ్, అప్పన్న, సత్యనారాయణ,లు నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మున్సిపల్ పారిశుధ్యకార్మికులు, పార్క్ మొబైల్ కార్మికులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యూకో బ్యాంక్ 77వ వార్షికోత్సవ వేడుకలు

అమలాపురం: స్థానిక అమలాపురం యూకో బ్యాంకులో బ్యాంకు 77 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం జరిగాయి . ఈ సందర్భంగా బ్రాంచ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ శేఖర్ బాబు మాట్లాడుతూ తమ బ్యాంకుకు దేశవ్యాప్తం గా 3000 పైచిలుకు శాఖలు ఉన్నాయని వాటి ద్వారా మూడు లక్షల కోట్లకు పైగా వ్యాపారం విస్తరించి ఉందని పేర్కొన్నారు . అసిస్టెంట్ మేనేజర్ భార్గవ రాముడు మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలు మరియు పథకాలు గురించి ఖాతాదారులకు వివరించారు.



అనంతరం సీనియర్ సిటిజెన్ ఖాతాదారులచేత వార్షికోత్సవ కేక్‌ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు కేషియర్లు మాధురి , మౌనికలు , సిబ్బంది మహమ్మద్ గౌస్,గోల్డ్ అప్రైజర్ రామకృష్ణలతో పాటు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.



*విశాఖ పర్యటనలో భాగంగా సర్క్యూట్ హౌస్‌లో వున్న మంత్రి ధర్మాన కృష్ణదాస్‌కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి దుశ్శాలువాతో సత్కరిస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కె.కె.రాజు, మహేష్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, లీగల్ సెల్ నాయకుడు కరణం కృష్ణ, చొక్కాకుల రామకృష్ణ.*

# గ్రామ వాలంటీర్లు ప్రజలకు సేవచేసి ఆదర్శంగా నిలవాలి

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం: గ్రామ వాలంటీర్లు ప్రజలకు సేవచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం భీమిలి నియోజకవర్గం, ఆనందపురం, పద్మనాభం మండలాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆనందపురం మండలం, గంభీరం, వెల్లంకి, పెద్దిపాలెం పంచాయితీలలో గ్రామ సచివాలయం, సి.సి రోడ్లు, కాలువలు కు రూ.356.43 లక్షలతో అభివృద్ధి పనులకు, పద్మనాభం మండలంలో బందేవుపురం, పెంట, అనంతవరం పంచాయితీలలో గ్రామ సచివాలయం, సి.సి రోడ్లు, కాలువలు కు రూ.207.00 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేయనున్న అమ్మ ఒడి ని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుంది అని చెప్పారు. ముఖ్యమంత్రి కలలు కన్న నవరత్న పథకాలు సచివాలయాల ద్వారా ప్రతి పేద వానికి అందేటట్లు సచివాలయ సిబ్బంది నీతి నిజాయితీతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీటీం ఆధ్వర్యంలో 5,000 నార బ్యాగులు పంపిణి



విశాఖపట్నం: ప్రముఖ ఈవెంట్ మానేజ్మెంట్ సంస్థ వీ టీం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఎందరో ప్రముఖులకు మరియు విశాఖ వాసులుకు నార బ్యాగుల పంపిణి విశాఖ పట్నం లో చేపట్టారు. మరి కొన్ని రోజు లలో విశాఖపట్నం క్యాపిటల్ రూపుదిదు కొంటున కారణంగా భవిషత్యులో కాలుష్య భరితం కాకుండా ఉండటానికి ఇపుడు నుంచే ఎన్నో జాగర్తలు తీసుకోవాలిసిన అవసరం ఎంతయినా ఉంది అందులో భాగంగానే ఈ ప్లాస్టిక్ ని అరికట్టి నార బ్యాగుల ఉపయోగం పెంచేం దుకు మన విశాఖపట్నం లో ఉన్న ప్రముఖలకి మరియు విశాఖ వాసులు కు 5,000 నార బ్యాగులు పంపిణి చేస్తున్నం అని వీ టీం చైర్మన్ మరియు ఆసరా స్టేట్ అవర్నెస్ హెడ్ వీరుమామ తెలిపారు. ఈ కార్యక్రమం వైజాగ్ లోనే కాకుండా తెలంగాణ,ఢిల్లీ, సింగపూర్, దుబాయ్, ఆస్ట్రేలియా,వియత్నాం వంటి తమ ఇతర బ్రాంచులు ఉన్న దేశాలు లో కూడా చేస్తున్నం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్స్ చీఫ్ ఉదయ రెడ్డి, ఆపరేషన్స్ వాసు, నరేష్ మరియు వీ టీం సిబ్బంది పాల్గున్నారు.

## సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం: మత్స్యకారులు

అమరావతి: పాకిస్తాన్ చెర నుంచి విడిపించిన ఏపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆంధ్రా జాలర్లు తెలిపారు. మంగళవారం మత్స్యకారులు ఢిల్లీ నుంచి బయల్దేరి హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. వారి వెంట మంత్రి మోపిదేవి ఉన్నారు. అనంతరం విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మత్స్యకారులు కలవనున్నారు.

# ఉత్తరాంధ్ర వెలమ జాతి అభివృద్ధికి కృషి చేస్తా

## మంత్రి ధర్మాన కృష్ణదాస్

విశాఖసిటీ: ఉత్తరాంధ్ర జిల్లాల్లో నివశిస్తున్న వెలమ కులస్థుల (జాతి) అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, మరియు భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ వెలమ సంఘ సభ్యులకు హామి చ్చారు. మంగళవారం స్థానిక సర్క్యుట్ హౌస్‌లో కలిసిన మురళీనగర్, మధావధార, వెలమ సంఘం సభ్యులు మంత్రి కృష్ణదాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలగుచ్ఛాన్ని ఇచ్చి దుస్వాలతో సత్కరించారు. అనంతరం వెలమ సంఘం సభ్యులను ఉద్దేశించి కృష్ణదాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు మూడు లక్షల యాభై వేల మందికి పైచీలకు వెలమ కులస్థులు ఉన్నారని ఈ ప్రాంతంలో భలమైన సామాజిక వర్గంగా అవతరించింది. ఈ ప్రాంతంలో దశాబ్దాల చరిత్ర కలిగిన వెలమ కులస్తులు





అన్ని రంగాల్లో ముందన్న, కొన్ని కొన్ని రంగాల్లో వెనుకబాటుతనంగా ఉన్నారని వారందరికి చేయూతనిచ్చేందుకు వెలమ సంఘం సభ్యులు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, వైకాపా లీగల్ సెల్ నాయకుడు కరణం కృష్ణ, వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పి. సన్యాసిరావు, అడ్వయిజర్ బొకం దేవుడు, పూర్వ వెలమ సంఘ అధ్యక్షుడు సి.హెచ్. అప్పల సత్యనారాయణ, ఉప కోశాధికారి సిహెచ్ గోవింద్, అడ్వయిజర్ అల్లు శంకర్, జె. వివేకానంద్, కె. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ముక్కోటి ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు 12వ తరం వారసులు హరినారాయణా చార్యులు చేతులు మీదుగా సీతమ్మధారలో వెంకటేశ్వర స్వామికి గోపూజ ,పంచామ ృత అభిషేకం మాధురి మహల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అశేషం గా పాల్గొని స్వామి వారి క ృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా హరినారాయనాచార్యులు మాట్లాడుతూ గత 7సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విస్తృత ఉపాధి కల్పన దిశగా అడుగులు

### మేరిటైం కోర్సులో శిక్షణ కేంద్రం ఏర్పాటు
### ఏయూతో హూన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎంఓయూ
### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయంతో హూన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎంఓయూ చేసుకుంది. మంగళవారం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, హూన్ సంస్థ ప్రిన్సిపాల్ ఆకాష్ హూన్‌ను సంతకాలు చేశారు. అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మెరైన్ ఇంజనీరింగ్ విధ్యార్థులకు, పదోతరగతి కనీస విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతకు నౌకల్లో ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. వర్సిటీలో స్విమ్మిగ్‌పూల్‌ను నిర్మించి ప్రత్యక్ష శిక్షణ అందించి, అవసరమైన సర్టిఫికేట్‌లను జారీ చేస్తుందన్నారు. ఈ సంస్థ శిక్షణ పూర్తిచేసి సర్టిఫికేట్ కలిగిన విద్యార్థులు విదేశాలకు వెళ్లే నౌకల్లో ఉపాధి అవకాశాలను సాధించడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా భారీ వేతనాలు లభిస్తాయన్నారు. భారత దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకురావడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంద న్నారు. సంస్థ ప్రిన్సిపాల్ ఆకాష్ హూన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా తాను వర్సిటీతో కలసి పనిచేయడం ఆనందాన్నిస్తోందన్నారు. మెరైన్ ఇంజనీరింగ్, నావిగేషన్, మెరైన్ మెకానికల, మెరైన్ ఎలక్ట్రికల్ విద్యార్థులకు అవసరమైన స్వల్పకాల కోర్సులు, సర్టిఫికేషన్‌ను తమ సంస్థ నిర్వహిస్తుందన్నారు.భారత నౌకా మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ అనుమతి పొందిన కోర్సులను అదించడం జరుగుతుందన్నారు. పదోతరగతి ఉత్తీర్ణత కలిగివారు సైతం ఇక్కడ కోర్సులు పూర్తిచేసి మంచి వేతనాలతో నౌకల్లో ఉపాధిని పొందవచ్చునన్నారు.



పలు విదేశీ నౌకా సంస్థలు సైతం విశాఖలో తమ సంస్థల కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం, స్థానికంగా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. ఇప్పటి వరకు కలకత్తా, ముంబాయి, చెన్నయ్‌లలో ఇటువంటి సంస్థలు ఉన్నాయని, ఏయూ చొరవతో విశాఖలో ఈ సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.
కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ఆర్ అండ్ డి డీన్ ఏ.భుజంగ రావు, హూన్ సంస్థ చైర్మన్ కిరణ్ హూన్, సిఈఓ అనుకుల్ హూన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఫలపుష్ప ప్రదర్శన




యానాం: స్థానిక జీఎంసీబాలయోగి క్రీడా మైదానంలో వ్యవసాయశాఖ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన 21వ ఫలపుష్ప ప్రదర్శన అందరిని ఆకర్షిస్తుంది . ప్రదర్శనను పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి , పర్యాటకశాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు , ఎస్ఎస్ పి రాహుల్ అల్వాల్ , వ్యవసాయశాఖ డిడి బాలగాంది , పరిపాలనాధికారి శివ రాజ్ మినా మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజు , ఎస్సీ భక్తవత్సలన్ , డిడి శివశంకరమురుగన్ తదితరులు ప్రారంభించిన విషయం తెలిసిందే . ఈ ప్రదర్శన బుధవారం రాత్రీతో ముగియనుంది . తూర్పుగోదావరి జిల్లాలోని కడియం , రాజమండ్రి , బెంగుళూరు . పూనే తదితర ప్రాంతాల నుండే కాకుండా యానాం వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీ యానాం ఆద్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతులు ప్రదర్శనలో ఉంచారు . ఫల పుష్ప ప్రదర్శనకు వేలాది రకాల మొక్కలను ప్రదర్శించారు పూణే . బెంగుళూరు , కడియంకు చెందిన గులాబీ పూలతో వివిధ ఆక ృతులను ఏర్పాటు చేశారు . సుమారు 750 కేజీల ద్రాక్ష పళ్ల కూరగాయలతో జోడు గుర్రాలరథం , 100కేజీల ద్రాక్షపళ్ళు , బెగులుర్ గూళబిలతో తయారుచేస్తున్న యానాం శివామ్ హెూలీబాత్ , నేమలి ఆక ృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి . అదేవిదంగా కడలూరుకు చెందిన కార్తీక్ నేత ృత్వంలో ఈ ఆక ృతలనుయానాం లో తయారు చేశారు . ఈ అక ృతులు , పలు పుష్పాలంకరణ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి . అదేవిధంగా వివిధ రకాల కాయగూరలతో పలు రకాల మొక్కలు ,జాతీయ నేతలు , రాజకీయ నాయకుల ఆక ృతులను కూడా తయారు చేశారు . ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి . వీటిని చూసేందుకు పూల ప్రేమికులు అధికంగా పల పుష్ప ప్రదర్శనకు తరలివస్తున్నారు.

ముఖ్యంగా ప్రాంగణంలో వివిధ రకాల కాయగూరలు , పూల మొక్కలు , చెట్లను ఉంచారు . సుమారు 100 రకాల ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు . వీటిలో హెచ్ టి స్పెషల్ రోజ్ , కైసాసమయ , చామంతి , పాలు - బేటియా , తాయిలాండ్ వెరైటీ , ఫైరబాల్ , జీరాబారా , స్పోరియా విత్ పాయిన్ సిటియా , కులంచో , జెరినియా , ఇపోసెన్స్ , మ్యారీ గోల్డ్ ( వివిధ రకాల బంతి ) , బోగో నియా వ్యాసోనియా , డెన్ డ్రాబియా, జిమియా , హెలోషియా , పాప్ లైట్స్ డాలియా తదితర జాతుల దేశవిదేశీ పుష్పాలు ఒకేచోట కనపడడంతో పూలప్రేమికులు మంత్రమగ్దులు అవుతున్నారు. మహిళలు చిన్నారులు వ ృద్దులు సైతం ప్రదేశంలోని పుష్పాలను వీక్షిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పి భక్తవత్సలం గట్టి





బందోబస్తు నిర్వహిస్తున్నారు

ముగ్గలు అవుతున్నారు . మహిళలు , చిన్నారులు , వ ృద్ధులు సైతం ప్రదర్శనలోని పుష్పాలను వీక్షణంగా వీక్షిస్తున్నారు . ఎస్ఎసిపి రాహుల్ అల్వాల్ నేత ృత్వంలో ఎస్పీ భక్తవత్సలం గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు .



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com